# టైమ్స్ ఆఫ్ వార్త

ఎడిటర్ : గూడూరు జనార్ధన్ రెడ్డి

తెలుగు దినపత్రిక


తెలంగాణ | ఆదివారం, 19 - మే - 2024 | సంపుటి : 16 | సంచిక : 307 | పేజీలు 07 | వెల : 6/-




## బాంచన్ కలెక్టర్ దొర..

# కాళ్ళు మొక్కుతా...!

- రైతుల గోసను విని ధాన్యాన్ని కొనుగోలు చేసి ఆదుకోండి
- అధికారులతో మిల్లర్లు కుమ్మక్కు
- అగ్రిమెంట్‌లో చూపిన లారీలు కాంట్రాక్టర్ల వద్ద లేనే లేవు ..
- తూకమైన ధాన్యాన్ని మిల్లులకు ట్రాన్స్ పోర్ట్ చేసేందుకు లారీలెక్కడ?
- దిగుమతి అయిన ధాన్యం బస్తాలను దించుకునే హమాలీలు లేరు
- మిల్లర్ల, లారీ కాంట్రాక్టర్ల బాగోతాలపై దృష్టి సాధించే అధికారులేరి
- రోడ్లపై ధాన్యం రాసులతో ధర్నాలు







టైమ్స్ ఆఫ్ వార్త - యాదాద్రి

మాటలకే రైతు పక్షపాతి ప్రభుత్వం అంటూ.. ప్రతి రాజకీయ పార్టీ నాయకులు ఊక దంపుడు ఉపన్యాసాలు ఎన్నికల సమయాల్లో దంచి కొట్టుతారు. అన్న దాతలపై ప్రకృతి కన్నెర్ర.. చేయడంతో అన్నదాతలు విత్తనం నుండి తమ ధాన్యాన్ని ప్రభుత్వం మద్దతు ధరతో విక్రయించుకునేంతవరకు రైతన్నలు దుఃఖ సముద్రంతో కొట్టిమిట్టాడుతున్నారు. రైతులు ప్రతి దశలో మిల్లర్ల చేతిలో, కొనుగోలుదారుల చేతిలో దగాకు గురవుతున్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకటించిన కనీస మద్దతు ధరతో ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని పలుమార్లు ప్రభుత్వ అధికారులు రాజకీయ బడా నేతలు అన్నదాతలకు ఇచ్చిన హామీలు మట్టిలో కలిసిపోతున్నాయి. పంటలను నష్టపోయిన అన్నదాతలకు అతివృష్టి అనావృష్టితో ఒకవైపు దాదాపు గురవుతుంటే మరోవైపు అన్నదాతలు వారు పండించిన పంట గత 46 రోజుల క్రితం కొను గోలు కేంద్రాలలో రైతులు వారు పండించిన పంటలను కుప్పలు తేప్పలుగా ఆరబోసి పడిగాపులు పడుతుంటే పార్లమెంటు ఎన్నికల షెడ్యూల్‌ను కేంద్ర ఎన్నికల సంఘం రాష్ట్రంలో జరగబోవు పార్ల మెంట్ ఎన్నికల షెడ్యూల్ ప్రకటించి అప్పటినుండి జిల్లా అధికారులు, పౌర సరఫరా అధికారులు, ప్రతి మండల తహసిల్దార్లు, అన్నదాతలు ప్రభుత్వ ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో వారు పోసిన వరి కుప్పల ధాన్యాలను కొనుగోలు చేసే అధికారులు లేక ఐకెపి కొను గోలు కేంద్రాలలో పోసిన ధాన్యపు కుప్పల వద్ద పడుతున్న కష్టాలు, గోసను అర్థం చేసుకునే ప్రభుత్వ అధికారులు చుట్టపు చూపుకైనా చర్యలు చేపట్టే అధికారు లు కరువయ్యారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. రైతుల కన్నీరే బాధలుగా భావించి వారు పండించిన పంట 50 కేజీల ప్రతి బస్తా పౌరసరఫర అధికారులతో కుమ్మక్కైన మిల్లర్లు తాలు తరుగు, రంగు మా ర్పిడి ల తదితర అంశాలను బూచి చూపి ప్రతి 50 కేజీల బస్తా కు నాలుగు కేజీల దాన్యాన్ని తీసివేసి లెక్క రాసుకుంటూ మిల్లర్‌లు దోచుకుంటు న్నారని రైతు సంఘాల నాయకులు ఆరోపిస్తున్నారు. రాజకీయ నాయకులు వారి నాయకులను గెలిపించుకోవడానికి చేస్తున్న భారీ ప్రయత్నాలలో కొంత సమయమైనా అన్నదాతలు పడే కష్టాలను సంబంధిత అధికారులకు దృష్టికి తీసుకెళ్లి ఆదుకుంటే తాము రోడ్లపై ధాన్యం రాసులు పోసి ధర్నాలు చేసే దుస్థితి అన్నదాతలకు రాకుండా ఉండేదని ఆరోపిస్తున్నారు. గత ఆదివారం రాత్రి వరుణదేవుడు

మిగతా 7లో..

# చెన్నైపై విజయంతో

# ప్లే ఆఫ్స్‌కు ఆర్సీబీ

## ఛేదనలో సూపర్‌కింగ్స్ చతికిల

### బెంగళూర్ 218/5, చెన్నై 191/7



**బెంగళూర్**

రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ సాధించింది. గ్రూప్ దశలో వరుసగా ఆరో విజయం సాధించి ఐపీఎల్ 17వ సీజన్ ప్లే ఆఫ్స్‌లోకి అడుగుపెట్టింది. శనివారం చిన్నస్వామి స్టేడియంలో చావోరేవో తేల్చువాల్సిన మ్యాచ్‌లో చెన్నై సూపర్‌కింగ్స్‌పై 27 పరుగుల తేడాతో ఘన విజయం సాధించింది. సూపర్‌కింగ్స్ నెట్‌రన్‌రేట్‌ను అధిగమించిన రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ టాప్-4లోకి అడుగుపెట్టింది. 219 పరుగుల ఛేదనలో చెన్నై సూపర్‌కింగ్స్ 191 పరుగులకే పరిమితమైంది. రచిన్ రవీంద్ర (61, 37 బంతుల్లో 5 ఫోర్లు, 3 సిక్స్‌లు), రవీంద్ర జడేజా (42 నాటౌట్, 22 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), ఎం.ఎస్ ధోని (25, 13 బంతుల్లో 3 ఫోర్లు, 1 సిక్స్) మెరిసినా.. 20 ఓవర్లలో ఏడు వికెట్లకు 191 పరుగులే చేసింది. అంతకుముందు, డుప్లెసిస్ (54, 39 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు), విరాట్ కోహ్లి (47, 29 బంతుల్లో 3 ఫోర్లు, 4 సిక్స్‌లు), రజత్ పాటిదార్ (41, 23 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్స్‌లు), కామెరూన్ గ్రీన్ (38 నాటౌట్, 17 బంతుల్లో 3 ఫోర్లు, 3 సిక్స్‌లు) సమిష్టిగా మెరవటంతో రాయల్ చాలెంజర్స్ బెంగళూర్ 20 ఓవర్లలో 5 వికెట్లకు 218 పరుగుల భారీ స్కోరు సాధించింది. కలిసికొట్టారు: ఓపెనర్లు విరాట్ కోహ్లి (47), డుప్లెసిస్ (54) బెంగళూర్‌కు అదిరే ఆరంభం అందించారు. 3 ఓవర్లలో 31/0తో ఉండగా వర్షం అంతరాయం కలిగించింది. వర్షం అనంతరం మ్యాచ్ మొదలైనా.. బంతి అనూహ్యంగా స్పందించింది. పవర్ ప్లేలోనే స్పిన్నర్లను రంగంలోకి దించిన సూపర్‌కింగ్స్ ఆర్సీబీ ఓపెనర్లను ఇరకాటంలో పెట్టారు. పవర్‌ప్లేలో ఆర్సీబీ 42/0 పరుగులే చేసింది. పవర్‌ప్లే చివరి మూడు ఓవర్లలో ఆర్సీబీ 11 పరుగులే చేయటం గమనార్హం. ఫీల్డింగ్ పరిమితులు తొలగటంతో ఆర్సీబీ ఇక్కట్లు సైతం దూరమయ్యాయి. కోహ్లి, డుప్లెసిస్ ఎదురుదాడి చేశారు. డుప్లెసిస్ మూడు ఫోర్లు, మూడు సిక్సర్లతో 35 బంతుల్లో అర్ధ సెంచరీ సాధించగా.. కోహ్లి సైతం నాలుగు సిక్సర్లు, మూడు ఫోర్లతో చెలరేగాడు. కోహ్లి నిష్క్రమణతో కెప్టెన్‌తో జతకట్టిన రజత్ పాటిదార్ (41) తనదైన జోరు చూపించాడు. నాలుగు సిక్సర్లు, రెండు ఫోర్లతో విరుచుకుపడ్డాడు. ఆ తర్వాత వచ్చిన కామెరూన్ గ్రీన్ (38 నాటౌట్) సైతం మూడేసి ఫోర్లు, సిక్సర్లతో దంచికొట్టాడు. దినేశ్ కార్తీక్ (14), గ్లెన్ మాక్స్‌వెల్ (16) వేగంగా ఆడేందుకు ప్రయత్నించి వికెట్ కోల్పోయారు. సూపర్‌కింగ్స్ స్పిన్నర్లు మహీశ్ తీక్షణ (0/25), మిచెల్ శాంట్నర్ (1/23) పొదుపుగా బంతులేయగా.. పేసర్లపై ఆర్సీబీ బ్యాటర్లు విశ్వరూపం చూపించారు.

# కేబినెట్ భేటీ వాయిదా

### క్యాబినెట్ భేటీపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కీలక నిర్ణయం

### అనుమతి కోసం రాత్రి వరకు నిరీక్షణ

### నిరాకరణతో మంత్రివర్గ సమావేశం రద్దు

### సోమవారం వరకు వేచిచూద్దాం..



టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :

రాష్ట్ర మంత్రి వర్గ సమావేశాన్ని రద్దు చేశారు. ఏ క్షణమైనా ఈసీ నుంచి అనుమతి వస్తుందని మంత్రులందరూ శనివారం మధ్యాహ్నం నుంచి రాత్రి వరకు సచివాలయంలోనే వేచి చూశారు. ఆ పర్మిషన్ రాకపోవడంతో సీఎం, మంత్రులతో పాటు సీఎస్ వెనుదిరిగి వెళ్లారు. నల్లగొండ, ఖమ్మం, వరంగల్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నిక పోలింగ్ ఈ నెల 27న ఉండటంతోనే ఎన్నికల సంఘం క్యాబినెట్ భేటీకి అనుమతి నిరాకరించినట్టు తెలుస్తోంది.

### రైతులు, ఇతరుల్లో నిరాశ..

రాష్ట్ర మంత్రివర్గ భేటీ రద్దు కావడంతో ఆ సమావేశంపై గంపెడాశలు పెట్టుకున్న రైతులు, ఇతర వర్గాలు నిరాశకు గురయ్యారు. ఎన్నికల కోడ్ నేపథ్యంలో సంక్షేమ పథకాలు ఆగిపోయాయనీ, క్షేత్ర స్థాయిలో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని బీఆర్ఎస్ పలుమార్లు సర్కార్‌పై విమర్శలు గుప్పించింది. రాజకీయాలు పక్కన పెట్టి రైతులను ఆదుకోవాలని డిమాండ్ చేసింది. ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టులోపు వెంటనే రూ.2లక్షల రైతు రుణమాఫీ చేయడంతో పాటు వారి సమస్యలను పరిష్కరించేందుకు క్యాబినెట్ సమావేశం ఏర్పాటు చేయాలని బీజేపీ నేతలు సీఎంను కలిసి విన్నవించారు. ఈ నేపథ్యంలో రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లు, ఖరీఫ్ పంటల ప్రణాళికకు సంబంధించిన పలు కీలకమైన విషయాలపై ఈ భేటీలో చర్చించాలని ప్రభుత్వం ఎజెండా సిద్ధం చేసింది. అందుకు సంబంధించిన నిధుల సమీకరణతో పాటు విభజన చట్టంలో కొలిక్కిరాని సమస్యలపై చర్చించాలని సీఎం నిర్ణయించారు. రాష్ట్ర పునర్విభజన చట్టం ప్రకారం హైదరాబాద్ ఉమ్మడి రాజధాని గడువు సైతం ముగియనుంది. వివిధ కార్పొరేషన్లు, సంస్థల విభజన వ్యవహారం ఇరు రాష్ట్రాల మధ్య ఇంకా కొలిక్కి రాలేదు. విభజన చట్టం 9, 10వ షెడ్యూల్‌లలోని పలు అంశాలపై ఇరు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు. ఉమ్మడి ఏపీలో దాదాపు 91 కార్పొరేషన్లుండగా, ఆర్టీసీ, ఎస్ఎఫ్‌సీ వంటి 23 కార్పొరేషన్ల ఆస్తుల పంపకం ఎటూ తేలలేదు. పదో షెడ్యూల్‌లో మొత్తం 142 సంస్థలుండగా, తెలుగు అకడమీ లాంటి 30 సంస్థలపై ఇరు రాష్ట్రాల మధ్య భిన్నాభిప్రాయా లున్నాయి. విభజన చట్టం ప్రకారం పదేండ్లు ముగిసిన నేపథ్యంలో వీటి స్వాధీనానికి తీసుకోవాల్సిన చర్యలు, అనంతరం ఎదురయ్యే పరిస్థితులపై క్యాబినెట్‌లో చర్చించాలని భావించారు. కుంగిపోయిన మేడిగడ్డ, అన్నారం బ్యారేజీల మరమ్మతులకు సంబంధించి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ ఇటీవలే మధ్యంతర నివేదికను సమర్పిం చింది. ఆ నివేదికలోని సిఫారసులు, తదుపరి చేపట్టాల్సిన కార్యా చరణపై ఈ సమావేశంలో చర్చించి మంత్రి వర్గ సమావేశంలో తగు నిర్ణయం తీసుకోవాలని ప్రభుత్వం భావించింది. అయితే మంత్రి వర్గ సమా వేశానికి ఈసీ అనుమతి నిరాకరించడంతో సీఎం స్వయంగా రంగంలోకి దిగి ఢిల్లీకి వెలుతామంటూ ప్రకటించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# భారీ వర్షాలొస్తున్నాయ్..

టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :



తెలుగు రాష్ట్రా ల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భా రత వాతావరణ శాఖ తెలిపింది. రానున్న రోజు ల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. తెలంగాణపై క్యుములో నింబస్ మేఘాలు ఆవరించి ఉన్నట్టు తెలిపింది. హైదరాబాద్‌లో భారీ వర్షం కురుస్తుందని తెలిపింది. వికారాబాద్, సంగారెడ్డి, రంగారెడ్డి, శంకర్‌పల్లి ప్రాంతాల్లో భారీ వానలు కురిసే అవకాశం ఉం దని వాతావరణ శాఖ వెల్లడించింది. దీంతో పా టు నగరంలోని కొన్ని ప్రాంతాల్లో తేలికపాటి వ ర్షాలు కురిసే అవకాశం ఉందని అంచనా వేసింది. నైరుతి బంగాళాఖాతంలో ఈనెల 22న అల్పపీడనం ఏర్పడే అవకాశం ఉన్నట్లు వాతావరణ శాఖ తెలిపింది.ఇది మే 24నాటికి వాయుగుండంగా మారే అవకాశం ఉందని పే ర్కొంది. మారిన వాతవరణ పరిస్థితుల ప్రభావంతో ఈ నెల 23 వరకు ఏపీ, తెలంగాణలో మోస్తరు నుంచి భారీ వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది. కోస్తాంధ్ర, తెలంగాణలోని పలు జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వానలు కురిసే అవకా శం ఉందని వాతావరణ శాఖ అ ధికారులు వెల్లడించారు. హైదరాబాద్ సహా ప లు ప్రాంతాల్లో ని లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉం డాలని అధికారులు సూచించారు. దీంతో పా టు వర్షాలుకురిసే సమయాల్లో

మిగతా 7లో..

జనరల్ న్యూస్
GENERAL NEWS

టైమ్స్ ఆఫ్ వార్త
తెలుగు దినపత్రిక

ఆదివారం,
19-05-2024



## మెదక్ బిఆర్ఎస్ ఎంపి పై కేసు నమోదు చేయాలి



### డీజీపీకి రఘునందన్ రావు కంప్లైంట్

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ పి. వెంకట్ రాంరెడ్డిపై కేసు రిజిస్టర్ చేయాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్ రావు శని వారం హైదరాబాద్ డీజీపీ కార్యాలయంలో ఫిర్యాదు చేసారు.పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ నెంబర్ 243/2024 కేసులో అరెస్ట్ అయిన పోలీస్ అధికారి రాధాకిషన్ రావు మార్చ్ 9న ఇచ్చిన వాంగ్మూలంలోని పేజీ నెంబర్ 5, 6, 7లో అతను తాను బీఆర్ఎస్ నేత, రిటైర్డ్ ఐఎఎస్ వెంకట్ రాం రెడ్డికి సన్నిహితుడని తెలిపారు. వెంకట్ రాం రెడ్డి, రాజ పుష్పా కన్‌స్ట్రక్షన్స్ యజమానులైనా అయన సోదరులు వ్యాపారుల నుంచి వసూలు చేసిన డబ్బులను ఎస్ఐ ద్వారా ప్రభుత్వ వాహనాల్లో తరలించినట్లు అందులో తెలిపారు. రాధాకిషన్ రావు చెప్పిన ప్రకారమే తాను ఆ డబ్బును తరలించినట్లు ఎస్ఐ సాయి కిరణ్ 161(3) కింద స్టేట్మెంట్ ఇచ్చిన విషయాన్ని రఘునందన్ రావు తన ఫిర్యాదులో ఈ విషయాలను పేర్కొన్నారు. రాధాకిషన్ రావు 9 మార్చి నాడు ఇచ్చిన వాంగ్మూలంలో వెంకట్ రాం రెడ్డి, రాజపుష్ప కన్స్ట్రక్షన్స్ యజమానులు బీఆర్ఎస్‌కు ఫండ్స్ ఇస్తుందని వివరించినట్లు రఘునందన్ రావు ఫిర్యాదులో పేర్కొన్నారు.ఇలా వెంకట్ రాం రెడ్డి అనేక చట్ట వ్యతిరేక వ్యవహారాలు చేసాడని, అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ వారి కుటుంబ సభ్యులతో సన్నిహితంగా తనను ఏ చట్టం ఏమి చేయదనే తీరుతో నాన్ బెయిలేబుల్ కేసులలో తప్పించుకున్నాడని రఘునందన్‌రావు డీజీపీకి ఇచ్చిన ఫిర్యాదులో స్పష్టం చేసారు. అతని జోలికి ఎవరు వెళ్ళలేరనే తీరు తో ప్రవర్తిస్తున్నాడని రఘునందన్‌రావు ఆరోపించారు. గతంలో ఫిర్యాదు చేసినా ఇప్పటి వరకు అతనిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదని రఘు నందన్ రావు విమర్శించారు. ఇప్పుడైనా వెంకట్ రాం రెడ్డితో పాటు, అక్రమంగా సంపాదించిన అతని కుటుంబ సభ్యులు, రాజ పుష్పా కన్‌స్ట్ర క్షన్స్ పెట్టుబడులు, ఇతర వ్యవహారాలపై ప్రత్యేక ఐపిఎస్ అధికారిని నియమించి విచారణ జరిపి, వెంకట్ రాం రెడ్డి, రాజ పుష్పా కన్‌స్ట్రక్షన్స్‌పై చర్యలు తీసుకోవాలని బిజెపి మాజీ ఎమ్మెల్యే రఘునందన్‌రావు ఫిర్యాదులో కోరారు. రాధా కిషన్ రావు, ఎస్ఐ సాయి కిరణ్ వాంగ్మూలం, స్టేట్మెంట్ లను ఫిర్యాదుకు జత చేసారు.

## అమ్మ ఆశీర్వాదాలతో గెలిచాను...

### ఇందూరు ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటా

### నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

### కుటుంబ సమేతంగా అమ్మవారి సేవలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్పాల్




టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

శ్రీ వాసవి కన్యాకాపరమేశ్వరి జన్మదినాన్ని పురస్కరించుకొని ఆర్యవైశ్య పట్టణ సంఘంలో వాసవి కన్యాకాపరమేశ్వరి దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నామకరణ డోలారోహన కార్యక్రమమంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా కుటుంబ సమేతంగా పాల్గొన్నారు. మొదట అమ్మవారి ప్రతేక పూజ కార్యక్రమాలు నిర్వహించి అమ్మవారికి నామకరణ,డోలారోహణ కార్య క్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతు ఆర్య వైశ్యల ఆరాధ్య దైవం కన్యాకాపరమేశ్వరి అమ్మ వారి జన్మది నాన్ని ప్రపంచంలో ఎక్కడెక్కడ ఉన్న ఆర్య వైశ్య సోదరులందరు ఘనంగా జరుపుకోవాలని,అమ్మ ఆశీర్వాదం ఉంటే అన్ని ఉన్నట్టే అని,అమ్మ ఆశీర్వాదంతో రామరాజ్య స్థాపన కూడా జరుగుతుందని,అమ్మవారి ఆశీర్వాదం దేశ ప్రజలందరిపై ఉండాలని కోరుకున్నారు. ముఖ్యంగా సకాలంలో రైతులకు వర్షాలు మెండుగా కురిసి పంటలు బాగా పండాలని,రైతు బాగుంటేనే రాజ్యం బాగుంటుందని అన్నారు. అమ్మవారి ఆశీర్వాదంతో గెలిచిన తను ఎల్లప్పుడూ ఇందూర్ ప్రజలకు అండగా ఉంటానని, నిరు పేద ఆర్యవైశ్య లకు తన ట్రస్ట్ ద్వారా మరిన్ని సేవలు అందిస్తానని అన్నారు, అనంతరం ఆర్యవైశ్య లలో నిరుపేద వృద్దులకు,వికలాంగులకు నెలవారీ పెన్షన్ కింద దాదాపు 55 మందికి తన ట్రస్ట్ ద్వారా నెలకు రూ.200లు ఇస్తానని హామీ ఇస్తూ మొదటి నెలగా లబ్దిదారులకు పెన్షన్ అందజేశారు. ఈ సందర్భంగా ధన్పాల్ కుటుంబాన్ని వాసవి దేవాలయ కమిటీవారు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రంలో దొంతుల కాశీ విశ్వనాథం గుప్త, కొండ నరేంధర్ గుప్త, పెండ్యాల శ్రీనివాస్ గుప్త, పాల్తి రవి కుమార్ గుప్త, గాలి శ్రీనివాస్ గుప్త, కొండ వీరశేఖర్ గుప్త, ఆగమయ్య, ఎంసాని రవి,గజవాడ శ్రీనివాస్,ఇల్లెందుల ప్రభాకర్ పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను మోసం చేస్తుంది




### తెలంగాణ ప్రజల పై ఆర్ ఆర్ టాక్స్ తో పాటు యూ టాక్స్

### విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్పాల్ సూర్యనారాయణ గుప్తా

టైమ్స్ అఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

రైతుల పక్షపాతి అని చెప్పుకుంటున్న కాంగ్రెస్ ప్రభుత్వం వారిని మోసం చేస్తుందని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే సూర్య నారాయణ గుప్తా ఆరోపించారు. భారతీయ జనతా పార్టీ జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతుపక్ష పార్టీ అని చెప్పుకుంటు రైతులను మోసం చేస్తుందని,కాంగ్రెస్ అంటేనే రైతు బక్ష పార్టీ అని ఏద్దేవా చేసారు.రాష్ట్రంలో ఇప్పటికే ఆర్ఆర్ అంటే రాహుల్, రేవంత్ టాక్స్ నడుస్తుంటే ఇప్పుడు కొత్తగా ఉత్తమ్ టాక్స్ కూడా పెట్టారని, ప్రధానమంత్రి నరేంద్రమోదీ 43 రూపాయలకు బియ్యం అందించాలని చూస్తుంటే రాష్ట్రం 57 రూపాయలకు టెండర్లకు ఆహ్వానిస్తుందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైస్ మిల్లర్లతో చీకటి ఒప్పందం చేసుకొని రైతులను నష్టపెడుతుందని,రాష్ట్ర సివిల్ సప్లై అధికారులు పూర్తిగా అవినీతిలో కురుకుపోయారని అన్నారు.ఆరు గ్యారంటీలో ఒకటైన పంటకు 500 బోనస్ ఇస్తానని ఇప్పుడు సన్నవడ్లకే ఇస్తాము అని అనడం కాంగ్రెస్ మాటల గారడీకి నిదర్శనం అని అన్నారు. యాసంగిలో పండించిన పంటకు 500 తక్షణమే ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతు పండించిన పంట నష్టానికి కేంద్రం పసల్ భీమా యోజన తీసుకొస్తే గత ప్రభుత్వం, ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పథకాన్ని అమలు చేయకుండా ఉండటంలో అంతర్యం ఏంటి అని ప్రశ్నించారు. రైతు పెట్టుబడికి భరోసాగా తీసుకొచ్చిన పసల్ భీమా యోజన వెంటనే అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.నిజామాబాదు మున్సిపల్ పరిధిలో డ్రైనేజ్ అస్తవ్యస్తంగా ఉందని ఇటీవల కురిసిన మోస్తారు వర్షానికే ప్రజలు ఇబ్బంది పడ్డారని కమీషనర్,మున్సిపల్ అధికారులను గత కొద్ది రోజుల నుంచి వారికీ విజ్ఞప్తి చేస్తున్నా ఇంకా డ్రైనేజ్ విషయంలో మార్పు లేదని అన్నారు. రాబోయేది వర్షాకాలం అని అధికారులు ఇప్పటికైనా నగరంలో అస్త వ్యస్తంగా ఉన్న డ్రైనేజ్ పై దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఎన్నికల కోడ్ తరువాత శాఖల వారిగా సమీక్షా జరిపి అవినీతి ప్రక్షాళన తప్పకుండ జరుగుతుందని అన్నారు.ఈ కార్య క్రమంలో బీజేపీ జిల్లా జనరల్ సెక్రటరీ న్యాలం రాజు, బీజేపీ కిసాన్ మోర్చా నాయకులు భారత్ భూషణ్, బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు నాగోళ్ళ లక్ష్మి నారాయణ,కార్పొరేటర్స్ మధు, ఆకుల శ్రీనివాస్,ఇప్పకాయల కిషోర్,వెల్డింగ్ నారాయణ, ప్రభాకర్, బీజేపీ నాయకులు మఠం పవన్,శిలా శ్రీనివాస్,పవన్ ముందడ, కార్తీక్, కస్తూరి కృష్ణ, భూమేష్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలనూ ఆదుకుంటాం

### మెదక్ బిజెపి ఇన్చార్జ్ .పంజా విజయ్ కుమార్

### సున్నితమైన సమస్యను గ్రామ ప్రజలు శాంతియుతంగా పరిష్కరించుకోవాలి పాల్గొన్న బిజెపి సీనియర్ నాయకులు శంకర్ గౌడ్



టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి

మెదక్ జిల్లా రామాయంపేట మండలం ఆర్ వెంకటాపూర్ గ్రామంలో గత కొన్ని రోజుల క్రితం గ్రామంలో గుర్తుతెలియని వ్యక్తులు అంబేద్కర్ విగ్రహాన్ని ధ్వంసం చేశారు. ఈ విషయం పట్ల స్పందించిన నిజాంపేట్ జడ్పీటీసి , మెదక్ నియోజక వర్గ బి జె పి ఇన్చార్జి పంజ. విజయ్ కుమార్ ఇటీవల గ్రామం లో జరిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం ద్వంసం విషయం లో అనుమానితులు గా భావిస్తు,20 రోజులు గా జైలు శిక్ష అనుభవిస్తున్న కమ్మరి హరీష్ . గిద్దె ఆనంద్ అబ్రమైనా భానుతేజ, భరత్ కుమార్ క్యాధరి నరేందర్ కుటుంబాల ను కలిసి పరామర్శించి వారి కి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. భరత్ కుమార్ నానమ్మ దశ దిన కర్మ కార్యక్రమానికి వారి కుటుంబానికి ఆర్థిక సహాయం,50 కేజీ ల బియ్యం ఇవ్వడం జరిగింది. ఈ పర్యటన లో విజయ్ కుమార్ గారు బాధిత కుటుంబ సభ్యుల ను కలిసినపుడు 20 రోజులుగా కుటుంబాలు శోకం లో నిండిపోయాయి.ఇలాంటి సున్నిత మైన సమస్యను గ్రామ పెద్దలు, ఊరి ప్రజలందరూ శాంతి యుతంగా పరిష్కరించు కోవలని కోరుకుంటున్నామని విజయ్ కుమార్ గారు అన్నారు. బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహం కి పూల మాల లు వేసి ఆయనను స్మరించు కోవటం జరిగింది. ఇందులో బి జె పి మండల అధ్యక్షులు దయానంద రెడ్డి, సీనియర్ నాయకులు నవాత్ రాజేంద్ర ప్రసాద్, సిద్దరం రెడ్డి, పంజ. బాబు, ప్రధాన కార్యదర్శి నవీన్ గౌడ్, భరత్ కుమార్ లక్ష్మణ్ రాజి రెడ్డి నాయకులు బిజెపి కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గోన్నారు.

## టిఎస్ స్థానంలో టిజిగా మార్చాలి..

### .జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

### .అన్ని శాఖల అధికారులకు ఆదేశాలు జారీ

టైమ్స్ ఆఫ్ వార్త మెదక్ జిల్లా ప్రతినిధి



పి ఎస్ యు, ప్రభుత్వ రంగ సంస్థలు, ఏజెన్సీలు పేర్లలో టిఎస్ బదులుగా టిజిగా మార్చాలని జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ తెలిపారు.ఇప్పటి వరకు తెలంగాణ రాష్ట్ర అబ్రియేషన్స్ సూచించే 'టీఎస్' స్థానంలో టీజీని వినియోగించేందుకు కేంద్రం అనుమతిస్తూ గెజిట్ జారీ చేసినట్లు తెలిపారు. మార్చి నెలలో వాహనాల రిజిస్ట్రేషన్ కు సంబంధించిన అనుమతులు రాగా,తాజాగా అన్ని ప్రభుత్వ వ్యవహారాల్లో టీఎస్ కు బదులుగా టీజీని విని యోగించేందుకు అనుమతి జారి చేసినట్లు తెలిపారు.ఈ మేరకు జిల్లాలోని అన్ని ప్రభుత్వ సంస్థలు,పీఎస్ యులు,ఏజెన్సీల పేర్ల ముందు టిఎంకు బదులు టిజిగా మార్చాలని ఆదేశించారు.జిల్లాలోని పబ్లిక్ సెక్టార్ యూనిట్లు,ఏజెన్సీలు,స్వయంప్రతిపత్తి గల సంస్థలు, ప్రభుత్వ సంస్థలన్నీ ఇకపై వాటి పేర్లను టిజితో ప్రారంభమయ్యేలా మార్చుకోవాలని ఆయన సూచించారు.లెటర్ హెడ్లు,రిపోర్టులు,నోటిఫికేషన్లు,అధికారిక వెబ్ సైట్లు,ఆన్లైన్ ఫ్లాట్ ఫార్మ్లు,పాలసీ పేపర్లు, జీవోలు, ఇతర కమ్యూని కేషన్లన్నింటిపై టీఎస్ స్థానంలో టీజీగా మార్చాలని ఆయన పేర్కొన్నారు.శాఖలు ద్వారా భవిష్యత్తులో నిర్వహించే ఉత్తర,ప్రత్యు త్తరాలలో టీఎస్‌కు బదులుగా టీజీని ముద్రించాలని ఆయన సూచించారు.ఈ మేరకు తీసు కున్న చర్యలపై ఈ నెల 25వ తేదీలోపు అన్ని శాఖల అధికారులు నివేదికలు పంపాలని, అట్టి నివేదికలు క్రోడీకరించి ప్రభుత్వానికి నివేదికలు పంపనున్నట్లు అధికారులను ఆదేశించారు.

## ప్రభుత్వ పరీక్షలకూ.. పక్కడ్బందీ ఏర్పాట్లు..

### జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి



ప్రభుత్వం ద్వారా నిర్వహించే పరీక్షల నిర్వహణకు పక్కడ్బందీ ఏర్పాట్లు చేయాలనిజిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ సంబంధిత అధికారులను ఆదేశించారు.వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ జూన్ 9 వ తేదీన ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 1:00 వరకు టిపిఎస్సి ద్వారా నిర్వహించనున్న గ్రూప్ 1 పరీక్ష ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా పకడ్బంది ఏర్పాట్లను చేపట్టాలని సూచించారు. మెదక్ జిల్లా లో 10.కేంద్రాల్లో దాదాపు 4000 మంది అభ్యర్థులు పరీక్ష రాస్తున్నారని, డిపార్ట్మెంటల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, రూట్ అధికారులు, ఇన్విజిలెటర్లను నియమించాలని సూచించారు. ప్రతి కేంద్రం సీసీ కెమెరా నిఘాలో ఉంటుందన్నారు. ఈ సారి బయోమెట్రిక్ విధానాన్ని ప్రవేశపెట్టిన నేపథ్యంలో ప్రతి కేంద్రంలో ఇద్దరు ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలన్నారు.భ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పరీక్ష కేంద్రాల్లో మౌలిక వసతులు కల్పించాలని అన్నారు.నిరంతర విద్యుత్ ఉండాలని, వికలాంగుల కోసం ప్రభుత్వ ఆదేశాల మేరకు సౌకర్యాలను కల్పించాలని అధికారుల ఆదేశించారు.ఈ కార్యక్రమం లో డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ హుస్సేన్ పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

టైమ్స్ ఆఫ్ వార్త - సంస్థాన్ నారాయణపురం



సంస్థాన్ నారాయణపురం టెన్త్ క్లాస్ బ్యాచ్ తోటి స్నేహితురాలు సంతోష భర్త ఆముదం మురళ రామన్నపేట గ్రామ వాస్తవ్యులు అనారోగ్యంతో చనిపోవడం జరిగింది. వారిని పరామర్శించి ఆర్థికంగా ఆదుకోవడం జరిగింది. పరామర్శించిన వారు రాజు. కిరణ్. మురళి. యాదగిరి. వెంకటేష్. రమేష్. తదితరులు పరమశించినారు

## నరాల సుధాకర్ ను సన్మానించిన మళ్లీ దశ ఉద్యమకారుల ఫోరం ప్రతినిధులు




టైమ్స్ ఆఫ్ వార్తు- బాన్సువాడ:

ఏనుగు రవీందర్ రెడ్డి బాన్స్వాడ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ (మాజీ ఎమ్మెల్యే ) ఆదేశానుసారం శనివారం నిజామాబాద్ లోఉమ్మడి జిల్లాల మాలి దశ ఉద్యమకారుల జిల్లఅధ్యక్షులు నరాల సుధకర్ ని మర్యాద పూర్వకంగా కాలిసి ఘనంగా సన్మానించిన బాన్సువాడ మలిదశ ఉద్యమకారుల ఫోరమ్ ఉద్యమసమయంలో తాము ఎదుర్కొన్న కేసులుచేసినఉద్యమం ఎదుర్కొన్న కష్టాలు అక్రమకేసుల ఇతర అంశాలనుమలిదశ ఉద్యమ ఫోరం ఆధ్వర్యంలోవివరించి కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో ఉద్యమకారులకు న్యాయం జరుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి అండగా ఉంటానని పేర్కొనడం జరిగింది.ఉద్యమకారులకు ఎంతో మనోధైర్యాన్నినింపింది. ఉద్యమకారులకు సముచిత స్థానం సమాజంలో కల్పిస్తానని హామీ ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డికి ఉద్యమకారుల బాన్సువాడ డివిజన్ తరఫున మేమంతా రుణపడి ఉంటామని తెలియజేయడం జరిగింది. త్వరలో జిల్లా ఉద్యమ ఫోరంతరఫున బాన్సువాడ డివిజన్ నుంచి ఏనుగు రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి ని కలిసి ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని జిల్లా అధ్యక్షులు నరాలసుధాకర్ పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో మలిదశఉద్యమకారుల డివిజన్ సెక్రెటరీ ఉడుత గంగాధర్, ఉద్యమఫోరండివిజన్ ముఖ్య సలహాదారుపెద్దపట్లోళ్ల దేవేందర్ రెడ్డి, బాన్స్వాడ కాన్స్టెన్సీ వైస్ ప్రెసిడెంట్ వై. కృష్ణ, జి .చందు మండల్ సెక్రెటరీ, . కె. భీమ్లా నాయక్, మండలముఖ్య సలహాదారు దండువిజయ్ కుమార్, సీనియర్ ఉద్యమ నాయకులు రాజు,తదితరులు, పాల్గొనడం జరిగింది.

TIMES OF VARTHA (19-05-24)_times of varha main (13-2).qxd 5/19/2024 6:21 AM Page 3



# గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షకు పక్కాగా ఏర్పాట్లు చేయాలి

**సమయానికి రెండు గంటల ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలి**

**160 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున అదనపు ఇన్విజిలేటర్ ను నియమించాలి**

**పోలీస్ కమిషనర్లు, ఎస్పీలకు నోడల్ ఆఫీసర్లుగా బాధ్యత**

**నిషేధిత వస్తువులను వెంట తీసుకు రావద్దు, చెప్పులు ధరించి రావడం ఉత్తమం**

**దివ్యాంగుల పరీక్ష రాసేవారు ఇంటర్మీడియట్ కు తక్కువ అర్హత ఉన్నవారికి అనుమతి**

**వీడియో కాన్ఫరెన్స్ లో టీఎస్పీఎస్సీ చైర్మన్ మహేందర్ రెడ్డి**





టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ కలెక్టరేట్

తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టీఎస్పీఎస్సీ) ద్వారా జూన్ 9వ తేదీన జరుగనున్న గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని టీ ఎస్ పీ ఎస్ సీ చైర్మన్ ఎం.మహేందర్ రెడ్డి సూచించారు.ఆయా జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు,సీపీలు,ఎస్పీలతో ఆయన శనివారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష ఏర్పాట్లు గురించి, అభ్యర్థులు పాటించాల్సిన నిబంధనల గురించి చైర్మన్ తెలియజేశారు. జూన్ 9వ తేదీన ఉదయం 10.30 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్ష కొనసాగుతుందని తెలిపారు.అయితే,ప్రిలిమ్స్ పరీక్షకు బయో మెట్రిక్ విధానం ద్వారా వేలిముద్రల సేకరణ ప్రక్రియ చేపట్టాల్సి ఉన్నందున అభ్యర్థులు నిర్ణీత సమయానికి రెండు గంటల ముందే కేంద్రాలకు చేరుకునేలా చూడాలన్నారు. ఉదయం 10 గంటల వరకే పరీక్షా కేంద్రం లోనికి వెళ్లేందుకు అనుమతించడం జరుగుతుందని,అనంతరం గేట్లు మూసి వేయాలని స్పష్టం చేశారు.ఈసారి పరీక్ష నిర్వహణకు అవసరమైన ఇన్విజిలేటర్లతో పాటు బయో మెట్రిక్ కాప్చర్ కోసం 160 మంది అభ్యర్థులకు ఒకరు చొప్పున ప్రత్యేకంగా అదనపు ఇన్విజిలేటర్ లను సైతం నియమించాలని సూచించారు.బయోమెట్రిక్ వేలిముద్రల సేకరణ ప్రక్రియ కోసం పోలీస్ శాఖ సహాయం తీసుకోవాలని, పోలీస్ కమిషనర్లు,ఎస్పీలు నోడల్ పోలీస్ ఆఫీసర్లుగా వ్యవహరిస్తారని తెలిపారు.సెల్ ఫోన్,క్యాలిక్యులేటర్,ఇతర ఎలక్ట్రానిక్ ఉపకరణాలు,ఎగ్జామ్ ప్యాడ్ కు అనుమతి ఉండదని,అభ్యర్థులు వాటిని వెంట తెచ్చుకోకూడదని,వీలైనంత వరకు చెప్పులు ధరించి రావాలని హితవు పలికారు.అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డు తో పాటు గుర్తింపు కార్డు,బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ తీసుకొని రావాలన్నారు.దివ్యంగులైన అభ్యర్థులు తమకు బదులుగా ఇతరులచే పరీక్ష రాసేందుకు అనుమతి కోరిన చోట,అలాంటివారు ఇంటర్మీడియట్ కంటే తక్కువ విద్యార్హత కలిగిన వారితోనే పరీక్షకు హాజరు కావాల్సి ఉంటుందని, తమవెంట వైకల్యం ధృవీకరించే సర్టిఫికెట్ తేవాలని చైర్మన్ స్పష్టం చేశారు.హాల్ టికెట్ లో పొందుపర్చబడిన పరీక్షా కేంద్రాన్ని అభ్యర్థులు ముందుగానే వెళ్లి పరిశీలించుకుంటే పరీక్ష రోజున గందరగోళానికి గురయ్యే పరిస్థితి ఉండదని హితవు పలికారు. అభ్యర్థుల సహాయార్థం హెల్ప్ డెస్క్ లను ఏర్పాటు చేయాలని కలెక్టర్లకు సూచించారు.వివిధ ప్రాంతాల నుంచి వచ్చే అభ్యర్థులంతా ఉదయం 9గంటల వరకు పరీక్షా కేంద్రాలకు చేరుకునేలా ప్రత్యేకంగా ఆర్టీసీ బస్సులు నడిచేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి పరీక్షా కేంద్రంలోనూ డ్యూయల్ డెస్క్ టేబుళ్లు,పరీక్షా గదుల్లో తగినంత వెలుతురు,సరిపడా లైటింగ్,తాగునీరు,టాయిలెట్ ఇత్యాది వసతులు అందుబాటులో ఉండేలా జాగ్రత్తలు తీసుకోవాలని,నిరంతర విద్యుత్ సరఫరా ఉండాలని సూచించారు.పరీక్షా కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు చేస్తూ,పరిసర ప్రాంతాల్లోని జిరాక్స్ సెంటర్లను మూసి ఉంచేలా చర్యలు చేపట్టాలని,అన్ని కేంద్రాల వద్ద మహిళా పోలీసు సిబ్బందిని సైతం నియమించాలని అన్నారు. చీఫ్ సూపరింటెండెంట్లు, డిపార్ట్మెంటల్ ఆఫీసర్లు,ఇన్విజిలేటర్లు, అబ్జర్వర్లు, సిట్టింగ్ స్క్వాడ్,ఫ్లయింగ్ స్క్వాడ్ తదితరులకు పరీక్షల నిర్వహణ తీరు, నిబంధనలపై స్పష్టమైన అవగాహన కల్పించేందుకు వీలుగా శిక్షణ తరగతులు నిర్వహించాలని సూచించారు.అన్ని పరీక్షా కేంద్రాలలోనూ సీ.సీ కెమెరాల నిఘాలో పరీక్షలు జరుగుతాయని,ఈ మేరకు టీఎస్పీఎస్సీ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని తెలిపారు. అభ్యర్థులు నిబంధనలను తప్పకుండా పాటించేలా చూడాలని సూచించారు. ప్రశ్నపత్రాల లీకేజీలు,మాల్ ప్రాక్టీస్ వంటి వాటికి ఆస్కారం లేకుండా కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రశ్న పత్రాలు,ఇతర పరీక్షా సామాగ్రిని పోలీసు బందోబస్తు మధ్య స్ట్రాంగ్ రూమ్ నుంచి ఎగ్జామినేషన్ సెంటర్స్ కు తరలించాలన్నారు.పరీక్షా కేంద్రం లోనికి ఇతరులు ఎవరిని అనుమతించకూడదని,పరీక్షా సమయం ప్రారంభం నుంచి ముగిసేంత వరకు పరీక్ష కేంద్రం నుంచి అభ్య ర్థులతో పాటు ఇన్విజిలేటర్లు కూడా బయటకు వెళ్ల కూడదని చైర్మన్ స్పష్టం చేశారు.ఎలాంటి పొరపాట్లు, ఆరోపణలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా పరీక్షలు నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు. వీ.సీలో కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు, పోలీస్ కమిషనర్ కల్మేశ్వర్, అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్, ప్రాంతీయ సమన్వయకర్త రామ్మోహన్ రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి వేడుకలు...

**అనంతరం అన్నదాన కార్యక్రమానికి భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు....**



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

కూకట్పల్లి సర్కిల్ పరిధిలోని ఆలయాల్లో శ్రీ కన్యకా పరమేశ్వరి మాత జయంతి ఉత్సవాలు శనివారం భక్తి శ్రద్ధలతో ఘనంగా జరిగాయి . జగద్గిరిగుట్టలోని శ్రీ కన్యకా పరమేశ్వరి మాత ఆలయంలో కమిటీ సభ్యులు అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. జగద్గిరిగుట్టలోని ఆర్యవైశ్య సంఘం లో గత వారం రోజులుగా కొనసాగుతున్న కన్యకా పరమేశ్వరి మాత ప్రత్యేక పూజలు శనివారం అమ్మవారి జయంతితో ముగిసాయి ఈ సందర్భంగా సంఘం సభ్యులు కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున హాజరై అమ్మవారికి ఓడి బియ్యం సమర్పించి మొక్కలను చెల్లించుకున్నారు అనంతరం అన్నదాన కార్యక్రమాలు నిర్వహించారు . అదేవిధంగా కూకట్పల్లి సర్కిల్ ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ బస్ స్టాప్ లో ఆర్యవైశ్య అఫీషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ మేడ్చల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి స్థానికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. కార్యక్రమంలో మేడ్చల్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల నాగరాజు, గురు ప్రసాద్ ,సతీష్, నాగేష్, ప్రవీణ్, సాయి రాఘవేంద్ర, శ్రీనివాస్, నవీన్, సాయిబాబా, దారం వెంకటేష్ , రాము, కామరాజు, వేణు, సదాశివరావు, సురేష్ ,హరిప్రసాద్ ,అజిత్ కుమార్ , కొండూరు నవీన్ ,జై కుమార్ గుప్తా, చంద్రశేఖర్ ,లక్ష్మణరావు, శ్రీనివాస్, సతీష్ తదితరులు పాల్గొన్నారు....

# రెడ్డి కార్పొరేషన్ విధి విధానాల జీవోను అధికారికంగా విడుదల చేయాలి

**ప్రభుత్వ సలహాదారుడు నరేందర్ రెడ్డిని కోరిన రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ కరుణాకర్ రెడ్డి**



టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ

పేద రెడ్డిల సంక్షేమం కోసం ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెడ్డి కార్పొరేషన్ కు సంబంధించిన విధి విధానాల జీవోను అధికారికంగా విడుదల చేయాలని కోరుతూ ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డిని తెలంగాణ రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి కోరారు. ఈ సందర్భంగా ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డిని రెడ్డి ఐక్య వేదిక స్టేట్ వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లవెల్లి కరుణాకర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. అధికారంలోకి వచ్చిన వెంటనే తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పేద రెడ్డి సామాజిక వర్గం కోసం రెడ్డి కార్పొరేషన్ ప్రకటించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్పొరేషన్ విధివిధానాలు, పాలకవర్గం అధికారికంగా జీవో విడుదల చేయాలని కోరుతూ క్యాబినెట్ సమావేశంలో చర్చించాలని ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్ రెడ్డికి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక స్టేట్ యూత్ జనరల్ సెక్రటరీ క్యాతం శివ ప్రసాద్ రెడ్డి పాల్గొన్నారు.

# కాలజ్ఞాన తత్వాలతో సమాజాన్ని మేల్కొలిపిన మహిమాన్వితులు

**శ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాములవారు**

**లాలుకోట వెంకటాచారి, వేములవాడ మదన్మోహన్ చారి**



టైమ్స్ ఆఫ్ వార్త - ఎల్బీనగర్ ప్రతినిధి:

తన కాలజ్ఞాన తత్వాలతో పుట్టిన జీవి ఆది నుండి అంతం వరకు నిర్వహించవలసిన కర్తవ్యం గురించి సమాజానికి చాలా గొప్పగా బోధించిన మహిమాన్విత జ్ఞాని శ్రీశ్రీశ్రీ మద్విరాట్ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు అని తెలంగాణ విశ్వబ్రాహ్మణ ఆత్మ గౌరవ ట్రస్ట్ చైర్మన్, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ సంఘం గౌరవాధ్యక్షులు లాలుకోట వెంకటాచారి, తెలంగాణ రాష్ట్ర విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు వేములవాడ మదన్మోహన్ చారి అన్నారు.రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ (విశ్వకర్మ) సంఘం సౌజన్యంతో ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం ఆధ్వర్యంలో వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి 331 వ ఆరాధన మహోత్సవ కార్యక్రమాలు ఎల్బీనగర్ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి దేవాలయం ప్రాంగణంలోని శ్రీ పోతులూరు వీరబ్రహ్మేంద్ర స్వామి వారి దేవాలయంలో యజ్ఞ కమిటీ ఆరాధన కమిటీ కార్యనిర్వాహకులు కనుల పండుగగా నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన వేములవాడ మదన్ మోహన్ చారి,రంగారెడ్డి జిల్లా విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం అధ్యక్షులు పులిగిల్ల శ్రీనివాస చారి,ఎల్బీనగర్ నియోజకవర్గం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం గౌరవాధ్యక్షులు అందోజు సత్యం చారి తో కలసి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా అందోజు సత్యం చారి వేములవాడ మదన్మోహన్ చారి, పులిగిల్ల శ్రీనివాస చారి, విశ్వబ్రాహ్మణ సంఘం రాష్ట్ర జిల్లా నాయకులను శాలువాతో ఘనంగా సత్కరించడం జరిగింది. ఈ సందర్భంగా ఆరాధన మహోత్సవ కార్యక్రమానికి విచ్చేసిన విశ్వబ్రాహ్మణ సోదరులు స్వామివారి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించడంతోపాటు భోజన సదుపాయాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆరాధన కమిటీ అధ్యక్షులు వంగర శ్రీనివాసచారి, ప్రధాన కార్యదర్శి నారోజు కొండల చారి, ఉపాధ్యక్షులు బొల్లోజు శ్రీనివాస చారి, మేడోజు రామరాజు చారి, కోశాధికారి ఏరోజు మల్లాచారి, యజ్ఞ కమిటీ ఇన్చార్జ్ కాశీ ముని చారి, ప్రచార కార్యదర్శులు మురుముళ్ల బ్రహ్మాచారి, పోలోజు రవీంద్ర చారి, పగిడోజు వెంకటేశ్వర చారి, పెద్దకొల్లిమీ బ్రహ్మాచారి, లింకోజు యాదగిరి చారి, ఆందోజు దయానంద్ చారి, నాగోజు రామాచారి, పర్వతం శ్రీనివాస చారి, పడకంటి వెంకటాచారి, చెన్నోజు యాదాచారి,వెలకుర్తి చంద్రశేఖర చారి,ఆలయ అర్చకులు కాసోజు జనార్ధనాచార్యులు,కాసోజు శ్రీధరాచార్యులు శ్రీ వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థులకు రైటింగ్ పాడ్ లు అందజేసిన రోటరీ క్లబ్




టైమ్స్ ఆఫ్ వార్త నిజామాబాద్ సిటీ

స్థానిక దాస్ నగర్ లో గల తెలంగాణ రాష్ట్ర సాంఘిక సంక్షేమ డిగ్రీ బాలికల కళాశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆఫ్ నిజామాబాద్ ఆధ్వర్యంలో 400 సంఖ్య గల రైటింగ్ ప్యాడ్స్ అందజేశారు. రోటరీ క్లబ్ నిజామాబాద్ అధ్యక్షుడు రామకృష్ణ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా క్లబ్ మాజీ అధ్యక్షుడు చిలక ప్రకాష్ హాజరై మాట్లాడుతూ నేటి పోటీ ప్రపంచంలో అంది వచ్చిన అవకాశాలను వినియోగిస్తూ విద్యార్థి జీవితంలో చక్కగా చదువుతూ జీవితానికి మార్గ నిర్దేశాన్ని ఏర్పరచుకోవాలని అన్నారు. అనంతరం కార్యక్రమానికి హాజరైన ప్రముఖ మోటివేషనల్ వక్త ట్రైనర్ చంద్రశేఖర్ రాచకొండ మాట్లాడుతూ విద్యార్థులు సమయపాలనను పాటిస్తూ నేటి ఆధునిక ప్రపంచంలోనీ పోటీ తత్వానికి అనుగుణంగా అవకాశాలను వినియోగిస్తూ చక్కగా జీవితాన్ని సుగమం చేసుకోవాలని, ఒక మంచి వ్యక్తిగా స్థిరపడాలని అన్నారు. ఈ కార్యక్రమంలో క్లబ్ సభ్యులు ధన్పాల్ శ్రీనివాస్, బీరెల్లి విజయరావ్, జ్ఞాన ప్రకాష్, శ్రీరామ్ సోనీ, జుగల్ సోనీ, జుగల్ జాజు, బాబురావు, కళాశాల ప్రిన్సిపాల్ లావణ్య, సిబ్బంది, విద్యార్థినిలు పాల్గొన్నారు.


# ఆర్పిఐ(ఏ) రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా తుంగపిండి రమేష్

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

రిపబ్లిక్ పార్టీ ఆఫ్ ఇండియా(అథావాలే)రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పట్టణానికి చెందిన తుంగపిండి రమేష్ నియమితులయ్యారు. ఈ మేరకు రమేష్ కు శనివారం పార్టీ జాతీయ అధ్యక్షుడు, కేంద్ర సామాజిక న్యాయం, సాధికారత మంత్రి రాందాస్ అథావాలే ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షుడు పసుల రవి నియామక పత్రాన్ని అందజేశారు. అనంతరం తుంగపిండి రమేష్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవి బాధ్యతలు అప్పగించిన పార్టీ జాతీయ, రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. రాష్ట్రంలో ఆర్పిపి(ఏ) బలోపేతానికి కృషి చేస్తానని తెలిపారు.

# మెడికవర్ హాస్పిటల్ కు నోటీసులు జారీ


టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ




నిజామాబాద్ జిల్లా కేంద్రంలోని మెడికవర్ ఆసుపత్రికి ఆరోగ్యశ్రీ ట్రస్ట్ నోటీసులు జారీ చేసింది. ఆరోగ్యశ్రీ సేవల కింద ఓ పేషంట్ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం చేరగా 80 వేల రూపాయలు వసూలు చేసినట్టు ఫిర్యాదు అందింది. పేషంట్ నారాయణ మృతి చెందగా డబ్బులు వసూలు చేసిన వ్యవహారం వెలుగులోకి వచ్చింది. ఈ ఘటనపై బాధిత కుటుంబీకులు సంబంధిత నాలుగో టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయగా క్రిమినల్ కేసు నమోదయింది. అదేవిధంగా ఆరోగ్యశ్రీ విభాగంలో చికిత్స పొందుతున్న రోగి నుంచి డబ్బులు తీసుకున్న వ్యవహారంపై ట్రస్ట్ అధికారులు విచారణ చేపట్టారు. ఇందులో భాగంగానే యాజమాన్యానికి సైతం నోటీసులు వచ్చినట్లు జిల్లా కోఆర్డినేటర్ అధికారికంగా ప్రకటించారు.

# శ్రీ మహాసరస్వతి కళ్యాణమహోత్సవం

టైమ్స్ ఆఫ్ వార్త - మాక్లూర్.



మాక్లూర్ మండల కేంద్రములో గల సరస్వతి దేవి ఆలయములో శ్రీశ్రీశ్రీ మహా సరస్వతి కళ్యానోత్సవం త్రయోదశి నాడు కనుల పండుగగా జరుపుబడుతుందని ఆలయపూజారి జనార్ధన్ పంతులు తెలిపారు ఈ నెల 21.05.2024 రోజు మంగళవారం ఉదయం 4.00 గంటలకు అమ్మ వారి అభిషేకం.8.00 గంటలకు హెరీ మము. 11.00 గంటలకు శ్రీ శ్రీ శ్రీ సరస్వతి మాత కళ్యానోత్సవం వేదమంత్రాలతో, కనుల పండుగగా జరుప బడుతుందని తెలిపారు. మధ్యానం 1.00 గంటకు అమ్మ వారి ప్రసాదంగా మహా అన్నదానం యుంటుందని తెలియ జేశారు.అమ్మవారి అభిషేకానికి భక్తులు ఆవుపాలను మాత్రమే తీసుకు రావాలని, అమ్మ వారి అన్నిధిలో బాలబాలికలు ఉచిత అక్షరభ్యాసం జరువ బడుతుందని ఆలయపూజారి జనార్ధన్ తెలిపారు.భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని కోరారు.

# స్ట్రాంగ్ రూమ్ పరిశీలించిన కలెక్టర్

**ఎన్నికల అధికారి రాహుల్ రాజ్**

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి



నర్సాపూర్ బవరిట్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ ,పోస్టల్ బ్యాలెట్ స్ట్రాంగ్ రూమ్ లను శనివారం జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ లలో ఏర్పాటు చేసిన సీసీటీవీ కెమెరాల హాల్ లను,మూడంచెల భద్రత పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమం లో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వాసవీ కన్యకా పరమేశ్వరి జయంతి



టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి

ఆర్యవైశ్య కుల ఆరాధ్య దైవం వాసవీ కన్యకా పరమేశ్వరి మాత జయంతిని ఎడపల్లి మండలంలో ఆర్యవైశ్య కుల సంఘ సభ్యులు ఘనంగా నిర్వహించారు.ఈమేరకు శనివారం మండల కేంద్రంలోని ఆర్యవైశ్య భవనంలో ఆర్యవైశ్య సభ్యులు వాసవీ మాత చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఎడపల్లి మండల ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు జ్ఞానేశ్వర్ గుప్త,శంకర్ గుప్తలు మాట్లాడుతూ...ఆర్యవైష్యుల ఆరాధ్య దైవమైన శ్రీ వాసవీకన్యకా పరమేశ్వరి మాత జన్మదినం పురస్కరించుకొని సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు నీలా భాస్కర్ గుప్త, లింగేష్ గుప్త, లింగ బాలేష్ గుప్త, నార్ల శ్రీనివాస్ గుప్త, బచ్చు అంజయ్య గుప్త, కిశోర్ గుప్త, సుదీర్ గుప్త, రామకృష్ణ గుప్త, దేవిదాస్ గుప్త, నాగరాజు గుప్త, బచ్చు లక్ష్మణ్, నర్సిములు గుప్త, సుధాకర్ గుప్త, సత్యం గుప్త, యోగేష్ గుప్త, పురుషోత్తం గుప్త,రాజేశ్వర్ గుప్త, నార్ల అంజయ్య గుప్త, లక్ష్మీ కాంతం గుప్త, తదితరులు ఉన్నారు.

# తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం

**జిల్లా అధ్యక్షుడిగా హరిచరణ్**

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:-

తెలంగాణ బలహీన వర్గాల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడిగా జిల్లాలోని హాజీపూర్ మండలం పడ్తన్ పల్లి గ్రామానికి చెందిన కాంపల్లి హరిచరణ్ నియమితులయ్యారు. ఈ మేరకు శనివారం సంఘం జిల్లా కార్యాలయంలో సంఘం రాష్ట్ర అధ్యక్షుడు, అడ్వకేట్ డాక్టర్ రాజలింగం మోతే, రాష్ట్ర ఉపాధ్యక్షుడు, న్యాయవాది ఎం రవి కుమార్ లు హరి చరణకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా హరిచరణ్ మాట్లాడుతూ, తనపై నమ్మకంతో పదవీ బాధ్యతలు అప్పగించిన సంఘం రాష్ట్ర నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. బలహీన వర్గాల సంక్షేమం, వారి హక్కుల పరిరక్షణకు నిరంతరం పోరాడుతానన్నారు.

TIMES OF VARTHA (19-05-24)_times of varha main (13-2).qxd 5/19/2024 6:21 AM Page 5



## కార్యకర్తలకు అండగా కాంగ్రెస్ పార్టీ ఎప్పుడూ ఉంటుంది : బండి రమేష్



టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి

అనారోగ్యానికి గురైన పార్టీ కార్యకర్తను కూకట్పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ పరామర్శించారు బోయినపల్లి దుబాయ్ గేట్ కి చెందిన అబ్దుల్ అస్లాం కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఇతని తండ్రి అబ్దుల్ సత్తార్ కాంగ్రెస్ పార్టీలో సీనియర్ కార్యకర్తగా కొనసాగారు సత్తార్ కు ఇటీవల గుండెపోటు రావడంతో ప్రైవేట్ హాస్పిటల్ లో చికిత్స పొంది శనివారం తన నివాసానికి చేరుకున్నారు విషయం తెలుసుకున్న రమేష్ సత్తార్ ఇంటికి వెళ్లి అతన్ని పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని, ఆరోగ్యకరమైన జీవితాన్ని గడపాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సత్తార్, రమేష్ , కి కృతజ్ఞతలు తెలియజేశారు మున్సిపల్ ఎక్స్ వైస్ చైర్మన్ లక్ష్మణ్, నాయకులు రాజేందర్ డివిజన్ ప్రెసిడెంట్ మల్లికార్జున్, విజయ కాంత్ రెడ్డి, శ్రీరాములు , ఆనందబాబు, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

## శ్రీమద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

### కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి




కూకట్ పల్లి డివిజన్ అల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని శ్రీ నల్లపోచమ్మ దేవాలయంలో నిర్వహించిన శ్రీశ్రీశ్రీ మద్విరట్ పోతులూరి వీరబ్రహ్మేంద్ర వారి ఆరాధన మహోత్సవంలో స్థానిక డివిజన్ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్,నాయకులు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు తో కలిసి పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి వి.జగదీశ్వర్ గౌడ్ ఈ కార్యక్రమంలో నాయకులు రామకృష్ణ గౌడ్,సందీప్ ముదిరాజ్,దండే శ్రీనివాస్,అనిల్ రెడ్డి,రమణ చారి,నర్సింహ చారి,గోపి చారి,కమ్మరి రామకృష్ణ చారి,రమేష్ చారి,వెంకట్ స్వామి,నవీన్ రెడ్డి,రాము,ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

## కూకట్ పల్లి పిఎస్ పరిధిలో విద్యుత్ షాక్‌తో బాలుడు మృతి..

### కూకట్ పల్లి పోలీస్‌లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



విద్యుత్ షాక్ తగిలి ఓ బాలుడు మృతి చెందిన సంఘటన కూకట్ పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. సీఐ కృష్ణ మోహన్ తెలిపిన వివరాల ప్రకారం ప్రశాంత్ నగర్, ఇంద్రనగర్ కాలనీ లో నివాసం ఉంటున్న మహమ్మద్ పాషా డ్రైవింగ్ వృత్తి చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. అతని కి మహమ్మద్ ఇమ్రాన్ అనే కుమారుడు ( 10) ఉర్దూ పాఠశాల లో చదువుకుంటున్నాడు. తన నివాసం లోని వర్షపు నీటిని విధ్యుత్ మోటార్ సహాయంతో తొలగించే క్రమంలో విధ్యుత్ షాక్ కు గురైనాడు, స్థానికులు, కుటుంబ సభ్యులు హుటాహుటిన బాలుడిని చికిత్స నిమిత్తం సమీపంలోని అమోర్ హాస్పిటల్ కు తరలించారు. శుక్రవారం బాలుడు చికిత్స పొందుతూ మరణించి నట్లు సీఐ కృష్ణ మోహన్ తెలిపారు.బాలుడి కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు పోలీస్ లు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## నిరుపేద రామయ్య కుటుంబానికి అండగా బిఎన్‌వివై ట్రస్ట్

### రూ.20 వేలు సాయం చేసిన బిఎన్‌వివై ట్రస్ట్ చైర్మన్ వీరు యాదవ్

టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి



హైదర్ నగర్ లోని శ్రీరామ్ నగర్ లో నివసించే నిరుపేద కుటుంబానికి చెందినటువంటి రామయ్య అనే వ్యక్తి ప్రమాదవశాత్తూ, తన అర్ధ శరీర భాగం, చర్మం కాలిపోవడం జరిగినది. బి ఎన్ వి వై ట్రస్ట్ ద్వారా . భాదిత కుటుంబానికి, బిఎన్‌వివై ట్రస్ట్ చైర్మన్ బిఎన్ వీరూ యాదవ్ 20 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించడం జరిగినది. అంతేకాకుండా వారి యొక్క కుటుంబ స్థితి గతులను తెలుసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా, వీరు యాదవ్ మాట్లాడుతూ మీ కుటుంబానికి ఏ అవసరం అయినా నేను అండగా ఉంటానని, రామయ్య కుటుంబ సభ్యుల ను పరామర్శించి, రామయ్య త్వరగా కోలుకోని, ఆరోగ్యమైన జీవితాన్ని గడపాలని, ఆకాంక్షిస్తూ, రామయ్య కుటుంబ సభ్యుల కు ధైర్యం చెప్పారు.

# డాక్టర్ లేకుండానే గర్భవతికి డెలివరి ఆపరేషన్

- గర్భిణికి నొప్పులు వస్తున్నా పట్టించుకోని డ్యూటీ డాక్టర్ మానసా రెడ్డి
- మానసరెడ్డి ఫోన్లో చెబుతుండగా గర్భిణికి ఆపరేషన్ చేసిన నర్సులు
- చికిత్స పొందుతూ మృతి చెందిన మగశిశువు
- డాక్టర్ మానసారెడ్డి, ఇద్దరు నర్సులపై కేసులు నమోదు




టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:

డాక్టర్ లేకుండా గర్భవతికి ఆపరేషన్ ను డాక్టర్ ఫోన్లో చెబుతుంటే గర్భిణికి ఇద్దరు నర్సులు ఆపరేషన్ చేసిన సంఘటన వరంగల్ జిల్లా వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రిలో చోటు చేసుకుంది. గర్భిణికి పురిటి నొప్పులు వస్తున్నా డ్యూటీ డాక్టర్ మానసా రెడ్డి పట్టించుకోకుండా వెళ్లిపోయింది. దాంతో విధుల్లో ఉన్న ఇద్దరు నర్సులు ఆ గర్భవతికి ఆపరేషన్ చేశారు. పుట్టిన మగశిశువు ఒక రోజు చికిత్స పొందుతూ కన్నుమూసింది. బాధితురాలి భర్త వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేసిన వివరాల మేరకు, మహబూబాబాద్ జిల్లా మరిపెడ మండలం గుండెపుడి గ్రామానికి చెందిన కసిరెడ్డి నరేష్ భార్య బేబీ శ్రీజ పురిటి నొప్పులతో ఈ నెల 16న వర్ధన్నపేట ప్రభుత్వాసుపత్రిలో చేరింది. 17వ తేదీన నొప్పులు పెరగడంతో డెలీవరి చేయాలని నరేష్ కుటుంబసభ్యులు డ్యూటీలో ఉన్న గైనకాలజిస్ట్ మానసారెడ్డిని అడగగా, ఆమె పట్టించోకుకుండా నిర్లక్ష్యంగా అక్కడి నుంచి వెళ్లిపోయింది. దాంతో అక్కడే ఉన్న స్టాఫ్ నర్సు సునీత, ఏఎన్ఎమ్ సుభద్రలు, డాక్టర్ మానసారెడ్డితో ఫోన్లో మాట్లాడుతూ శ్రీజకు డెలీవరీ చేశారు. కాన్పు సమయంలో శ్రీజకు మగశిశువు జన్మించింది. ఐతే, పుట్టిన బిడ్డను తల్లికి చూపించకుండానే వరంగల్ ఎంజీఎంకు తరలించారు. అక్కడ ఆ శిశువు చికిత్స పొందుతూ చనిపోయింది. తమ బిడ్డ చనిపోవడానికి డ్యూటీ డాక్టర్ మానసారెడ్డి, స్టాఫ్ నర్సు సునీత, ఏఎన్ఎమ్ సుభద్రల నిర్లక్ష్యమే కారణమంటూ శ్రీజ భర్త నరేష్ వర్ధన్నపేట పోలీసులకు ఫిర్యాదు చేయగా, కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. మొత్తానికి డాక్టర్ లేకుండానే ఇద్దరు నర్సులు గర్భిణికి ఆపరేషన్ చేయడం, పుట్టిన బిడ్డ చనిపోవడం స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

# పర్యావరణ పరిరక్షణే.. పరమౌషధం ..!

### జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రశేఖర్

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



పర్యావరణ పరిరక్షణ పరమౌషధమని, ప్రతి మనిషి సామాజిక బాధ్యతగా చెట్లను నాటి పోషించాలని, లేనిచో సహారా ఎడారి వలె భూగోళం కూడా కొన్ని సంవత్సరాల తర్వాత గ్లోబల్ వార్మింగ్ ప్రభావంతో అత్యంత ఉష్ణ ఎడారిలా మారే ప్రమాదం ఉందని జిల్లా ప్రధాన న్యాయమూర్తి పి. చంద్రశేఖర్ తెలిపారు. శనివారం ఆరోగ్య మిత్ర స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో "నీడ కోసమా..... ప్రతి ఒక్కరూ తమ బండి పార్కింగ్ కై చెట్లు నీడ కోసం చూసే వారే...కానీ... ఆ నీడ ఎలా వస్తుందనీ ఆలోచించరా...?... ఒక్క క్షణం ఆలోచిద్దాం- అడుగు ముందుకు వేద్దాం... మొక్కల్ని నాటుదాం-పర్యావరణాన్ని కాపాడుదాం " అని వ్రాసిన ఇనుప పలకాలను ఆవిష్కరించి, జిల్లా కోర్టు ఆవరణలో ఉన్న చెట్టుకు కట్టి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ పరికిపండ్ల అశోక్ చేపడుతున్న అనేక సృజనాత్మక సామాజిక సేవా కార్యక్రమాలు అభినందించదగ్గవని తెలిపారు. ఆరోగ్య మిత్ర వ్యవస్థాపకులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ మాట్లాడుతూ పర్యావరణం పట్ల ప్రజలను చైతన్యం చేసే క్రమంలో ప్రతి చెట్టుకు ఇనుప పలకాలను కట్టించే విధంగా 300 ప్లేట్లను తయారు చేయించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి సురేష్, అదనపు సీనియర్ సివిల్ జడ్జి తిరుపతి, బార్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటస్వామి, గవర్నమెంట్ ప్లీడర్ కొంపల్లి వెంకటయ్య, అడిషనల్ గవర్నమెంట్ ప్లీడర్ ఆనంద్, డి.ఎల్.ఎస్.ఏ, ప్రతినిధులు నాగేశ్వరరావు, యాదగిరి లతోపాటు లాయర్లు, కోర్టు సిబ్బంది, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి పాఠశాలలో సిబిఎస్ఈ సిలబస్ ప్రవేశపెట్టాలి

### బిఎంఎస్ రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య

టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:

తెలంగాణ కొంగు బంగారమైన సింగరేణి పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగుల పిల్లల సౌకర్యార్థం సెంట్రల్ బోర్డ్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ (సిబిఎస్ఈ) సిలబస్ ను సింగరేణి వ్యాప్తంగా గల సింగరేణి పాఠశాలలో ప్రవేశపెట్టి, ఉద్యోగుల పిల్లలకు కార్పొరేట్ అత్యున్నత విద్యను అందించే విధంగా కృషి చేయాలని సింగరేణి కోల్ మైన్స్ కార్మిక సంఘ్ (బిఎంఎస్) రాష్ట్ర అధ్యక్షుడు యాదగిరి సత్తయ్య కోరారు. ఈ మేరకు శనివారం హైదరాబాద్ సింగరేణి భవన్లో సింగరేణి సిఎండి ఎన్ బలరాం నాయక్ వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, కార్మికులు తమ పిల్లల భవిష్యత్తుకు మెరుగైన విద్యను అందించుటకు, కార్పొరేట్ పాఠశాలలను మరిపించే విధంగా విద్య సదుపాయాలు అందించాలని కోరారు. ప్రతి సంవత్సరం వేల కోట్ల రూపాయల లాభాలు అర్జిస్తున్న సింగరేణి కార్మికుల వేతనాల నుండి కార్పొరేట్ పాఠశాలలు దోపిడీ చేస్తున్నాయని, క్రమశిక్షణ రాహిత్యంతో, విద్యార్థుల భవిత భవిష్యత్తును ఉల్లంఘిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. క్రమశిక్షణ కలిగిన సిబిఎస్ఈ సిలబస్ తో మంచి నైపుణ్యత సాధించడానికి అవకాశం ఉంటుందని తెలిపారు. విద్య విషయంలో నిర్లక్ష్యం వహిస్తున్న సింగరేణి యాజమాన్యం, కార్పొరేట్ విద్యను అందించుటకు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో యూనియన్ శ్రీరాంపూర్ ఏరియా కార్యదర్శి నాదాడి శ్రీధర్ రెడ్డి, జైపూర్ ఎస్టిపిపి ప్రధాన కార్యదర్శి దుస్స భాస్కర్, ఆర్గనైజింగ్ కార్యదర్శి బోడకుంట శ్రీధర్, జాయింట్ కార్యదర్శి పెద్దిరెడ్డి కిషన్ రెడ్డి, మందమర్రి ఏరియా ఉపాధ్యక్షుడు దొనికల రమేష్, ఏరియా కార్యదర్శి చెట్టి వీరన్న తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్స్ యజమానులతో ఆర్డిఓ ప్రత్యేక సమావేశం..

టైమ్స్ ఆఫ్ వార్త – బాన్సువాడ:



బాన్సువాడ ఆర్డిఓ కార్యాలయం ఆవరణలో శనివారం ఆర్డిఓ రమేష్ రాథోడ్ అధ్యక్షతన డివిజన్ పరిధిలోని రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడం జరిగింది. వారితోపాటు పిఎసిఎస్ కార్యదర్శుల కు, సంబంధిత అధికారులకు, సైతం సమావేశంలో ప్రత్యేక సూచనలు స్వరాలు అందించడం జరిగింది. వరికుప్పల తొలగింపు పిపిసిలో తూకం బస్తాలు అందుబాటులో ఉంచడం, వాహనాల ఏర్పాట్లు, రైస్ మిల్లులలో లారీలను అన్లోడ్ చేయడంపై ప్రత్యేకంగా సమావేశంలో చర్చించడం జరిగింది. రైస్ మిల్లర్ల యజమానులు రైతుల సమస్యలను అర్థం చేసుకొని సహకరించాలని సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బాన్సువాడ డివిజన్ పరిధిలోని అన్ని గ్రామాల రైస్ మిల్లర్ అసోసియేషన్ ప్రతినిధులు, పిఎసిఎస్ కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, తదితరులు, పాల్గొన్నారు.

## బాన్సువాడలో శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుకలు..

టైమ్స్ ఆఫ్ వార్త - బాన్సువాడ

బాన్సువాడ రెవెన్యూ డివిజన్ కేంద్రంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో శనివారం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి జయంతి వేడుక లు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకం, కుంకుమార్చన, ప్రత్యేక పూజలు నిర్వహించి, అనంతరం ప్రసాదం భక్తులందరికీ పంచి పెట్టారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం సభ్యులు, మహిళలు, పాల్గొన్నారు.

## తడిసిన ధాన్యాన్ని మద్దతు ధరకు ప్రభుత్వమే కొనుగోలు చేయాలి

టైమ్స్ ఆఫ్ వార్త - నిజామాబాద్ సిటీ



కురిసిన కాల వర్షాలకు వరి పంట ధాన్యం తడిసిపోయి మొలకలు ఎత్తటంతో రైతంగం తీవ్ర నష్టపోతున్నారని వారిని ఆదుకోవటానికి వెంటనే చర్యలు చేపట్టాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఏ. రమేష్ బాబు అన్నారు. ఈ సందర్భంగా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరుగాలం కష్టపడి పండించిన పంట ఇంటికి వచ్చింది నష్టపోవటంతో రైతంగం తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, రైతులను ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వం పైనే ఉందని ఆయన అన్నారు. తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వమే మద్దతు ధర ఇచ్చి కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా అకాల వర్షాలకు నష్టపోయిన పంటలను నష్టాన్ని అంచనా వేయటానికి ప్రభుత్వం వెంటనే యుద్ధ ప్రాతిపదికన అధికారులను పంపే సర్వే చేసి నష్టపరిహారాన్ని చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రభుత్వం తార్చారం చేస్తే రైతంగం తీవ్ర నష్టపోతారని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పెద్ది వెంకట్ రాములు, నాయకులు శంకర్ పాల్గొన్నారు.

## 24న పాలిసెట్ ప్రవేశ పరీక్షలూ

### మహిళ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సువర్ణ లత

టైమ్స్ ఆఫ్ వార్త -మెదక్ జిల్లా ప్రతినిధి

పాలీసెట్ 2024 ప్రవేశ పరీక్షను ఈనెల 24న ఉదయం 11 గంటల నుండి మధ్యాహ్నం 1:30 వరకు మెదక్ జిల్లా కేంద్రంలో నాలుగు పరీక్ష కేంద్రాలను లో ఏర్పాటు చేస్తున్నామని, ప్రభుత్వ బాలికల పాఠశాల బ్రాహ్మణవాడ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల హౌసింగ్ బోర్డ్ కాలనీ, సిద్ధార్థ ఆదర్శ జూనియర్ కళాశాల బ్రాహ్మణవాడ, సిద్ధార్థ మోడల్ హై స్కూల్ వెంకట్రావు నగర్ లలో ఏర్పాటు చేస్తున్నామని, పాలీసెట్ 2024 ప్రవేశపరీక్షకు విద్యార్థులు సమయానికి పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ సుర్వానలత ఒక ప్రకటనలో తెలిపారు.

TIMES OF VARTHA (19-05-24)_times of varha main (13-2).qxd 5/19/2024 6:21 AM Page 6



# పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తీన్మార్ మల్లన్న గెలుపుకు కృషి చేయాలి

## వరంగల్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**




పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో ప్రశ్నించే గొంతుకైన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న గెలుపు కోసం కృషి చేయాలని కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు ఎర్రబెల్లి స్వర్ణ అన్నారు. శనివారం వర్ధన్నపేట నియోజకవర్గ కేంద్రంలోని లక్ష్మి గార్డెన్స్ లో ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి వరంగల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఎర్రబెల్లి స్వర్ణ ముఖ్యఅతిధిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా స్వర్ణ విలేకరులతో మాట్లాడుతూ.... వరంగల్, ఖమ్మం, నల్లగొండ పట్టభద్రుల నియోజకవర్గ ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు.

మేధావి వర్గం కాంగ్రెస్ పార్టీకి అండగా నిలవాల్సిన అవసరం ఉందని, కాంగ్రెస్ పార్టీతోనే నిరుద్యోగ యువతకు, అన్ని విధాలుగా న్యాయం జరుగుతుందన్నారు. మల్లన్న గెలుపు ఖాయం అయిపోయింది. కేవలం ఇప్పుడు భారీ మెజారిటీ కోసమే ప్రతి కార్యకర్త పని చేయాలన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నో అక్రమ కేసులు పెట్టిన, ప్రశ్నించే గొంతుక ఏదైనా ఉందంటే అది తీన్మార్ మల్లన్న మాత్రమేనని అన్నారు. ఈ సమావేశంలో తీన్మార్ మల్లన్న టీం వర్ధన్నపేట నియోజకవర్గ ఇంన్చార్జ్ గుండెబోయిన స్వామి, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ అధికార ప్రతినిధి బర్ల సహదేవ్, ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షులు నరకుడు వెంకటయ్య, సీనియర్ నాయకులు మహ్మద్ ఆఫ్సర్, కౌన్సిలర్లు సమ్మెట సుదీర్, తుమ్మల రవీందర్, మంచాల రామకృష్ణ, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# ఇల్లందలో ఘనంగా వీరబ్రహ్మేంద్ర స్వామి ఆరాధన మహోత్సవం

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**





వరంగల్ జిల్లా వర్ధన్నపేట మండలం ఇల్లందలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాములవారి ఆరాధన మహోత్సవంను శనివారం విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ ఐక్య సంఘం ఆధ్వర్యంలో విశ్వబ్రాహ్మణులు ఇల్లందలోని శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారి ఆలయంలో ఘనంగా ఆరాధన మహోత్సవం నిర్వహించారు. ఆలయ పూజారి రాగి విశ్వరూప చారి వేద మంత్రములతో పాటు, ప్రత్యేక పూజా కార్యక్రమాలు, మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం గ్రామ పురవీధుల గుండా భక్తిశ్రద్ధలతో స్వామివారిని ఊరేగింపు చేశారు. మహిళలు, గ్రామస్తులు, భక్తులు స్వామి వారికి మంగళ హారతులతో నీరాజనాలు పలికి, తీర్థప్రసాదాలు స్వీకరించి, శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వాముల వారు చెప్పినవన్నీ కలియుగంలో అక్షరాల జరుగుతున్నవని స్మరిస్తూ స్వామివారికి ప్రత్యేకంగా భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ విశ్వకర్మ సంఘం మండల అధ్యక్షులు మంచోజు సత్యనారాయణ, ఇల్లంద గ్రామ అధ్యక్షులు శంకపల్లి కనకాచారి, పూజారి రాగి విశ్వరూప చారి, స్వామివారి ఉత్సవ విగ్రదాత పొడిశెట్టి రాజేష్, గ్రామ విశ్వబ్రాహ్మణ సంఘం కమిటీ సభ్యులు, ఆలయ కమిటీ సభ్యులు రామగిరి పూర్ణచారి, శ్రీపాద దేవేంద్ర చారి, శంకపెల్లి యాదగిరి, శ్రీనివాస్, శంకపేల్లి రాజన్న, శ్రీనివాస్, శ్రీపాద సంతోష్, నాగరాజు, మంచోజు రామ్మోహన చారి, తాడూరి రాజు, ఉపేంద్ర చారి, ఏకాంబరం, శివకృష్ణ, బండి రామగిరి శ్రీనివాస్, భక్తులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతాలు వెంటనే విడుదల చేయాలి

**టైమ్స్ఆఫ్ వార్త-ఉమ్మడి వరంగల్ జిల్లా:**



ఉమ్మడి వరంగల్ జిల్లా వ్యాప్తంగా వివిధ ప్రభుత్వ శాఖలలో పనిచేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చేయాలని భారత కార్మిక సంఘాల సమైక్య (ఐఎఫ్టియు) మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి రవి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నూతన ప్రభుత్వం ఏర్పడి ఉద్యోగులందరూ ప్రజలందరూ తమ కష్టాలు తీరుతాయని సంతోషించారని అన్నారు. ఒకటవ తారీఖున ఉద్యోగులందరికీ అకౌంట్లో వేతనాలు జమ చేస్తున్నామని గొప్పగా చెప్పుకుంటున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వం ఐదు నెలలుగా కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల వేతనాలు అందని విషయం తెలియదా..? అని ప్రశ్నించారు. ప్రభుత్వ ఉద్యోగుల కేటగిరిలో కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ ఉద్యోగులను కాంగ్రెస్ ప్రభుత్వం గుర్తించడం లేదా అని ఆయన అనుమానాన్ని వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 20వేల మంది వరకు ఉన్నారని కేవలం ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మూడు వేల మంది వరకు స్త్రీలు, పురుషులు ఉద్యోగాలలో ప్రభుత్వ ప్రజాసేవలు చేస్తున్నారని తెలిపారు. యుద్ధ ప్రాతిపదికన వారికి వేతనాలు అందించకపోతే రానున్న పట్టభద్రుల నియోజకవర్గ ఎన్నికలలో కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల ఆగ్రహాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం చవిచూడాల్సి వస్తుందని రవి హెచ్చరించారు. అతి తక్కువ వేతనాలు పొందుతూ నెల నెల ఒక గండంగా జీవిస్తున్న ఉద్యోగులుగా ఎక్కువ మంది పేద, దళిత, గిరిజన, బడుగు, బలహీన వర్గాల వారేనని ఆయన తెలిపారు. 80% గా అట్టడుగు వర్గాల ఔట్సోర్సింగ్ కాంటాక్ట్ ఉద్యోగుల వేతనాలను పట్టించుకోకుండా ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం తక్షణమే స్పందించకపోతే బాధిత కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ ఉద్యోగులతో కలిసి, ఐక్య ఆందోళన కార్యక్రమాన్ని చేపట్టనున్నామని తెలియజేశారు. అత్యధిక వేతనాలు పొందుతున్న ఇతర శాఖల ఉన్నత అధికారులు ఉద్యోగులకు లేని ఆర్థిక లోటు సమస్య చిన్న ఉద్యోగాలు చేస్తున్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ వారికే ఎందుకని ఆయన అన్నారు. చిరు ఉద్యోగుల పట్ల కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న వైఖరిలో మార్పు రాకపోతే ఉద్యమాలు తప్పవని రవి హెచ్చరించారు.

# తీన్మార్ మల్లన్నకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించండి

## మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త - బోనకల్**



ప్రశ్నించే గొంతుక నిత్యం ప్రజా సమస్యలపై పోరాడే వ్యక్తి, గత ప్రభుత్వంలో జరిగిన అరాచకాలను ఎప్పటికప్పుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించి వారికి దగ్గరగా ఉన్న తీన్మార్ మల్లన్న ను ప్రభుత్వం గుర్తించి ఖమ్మం నల్లగొండ వరంగల్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకరమైన విషయం అని మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి యామాల రవికుమార్ అన్నారు. దీనిలో భాగంగానే ఈనెల 27న జరుగనున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో మధిర నియోజకవర్గ వ్యాప్తంగా ప్రతీ గ్రామంలో ఉన్న పట్టభద్రులు తీన్మార్ మల్లన్న కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని యువతకు పిలుపునిచ్చారు.

# ఎలక్షన్ కోడ్ ఉల్లంగించిన బాలానగర్ కార్పొరేటర్ పై చర్యలు తీసుకోవాలి

## మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ వైస్ చైర్మన్ ఆకుల నరేందర్

**టైమ్స్ ఆఫ్ వార్త - కూకట్ పల్లి**




ఈ నెల 12 వ తేదీ నుండి ఎలక్షన్ కోడ్(ఎంసీసీ) అమలులో ఉండగా,బాలానగర్ కార్పొరేటర్(120) పోలింగ్ స్టేషన్స్ కి సమీపంలో144 సెక్షన్ అమలులో ఉంటుంది అనే విషయాన్ని మరిచి నలుగురు కంటే ఎక్కువ మంది ఉండకూడదు అనే నియమాన్ని మరచి, (సుమారు 100 మంది) చాలా మంది జనం సందోహం తో కార్పొరేటర్ జన్మదినం జరపడం ఎలక్షన్ కోడ్ ఉల్లంఘించడమే. దీనిపై సమీప పోలీస్ స్టేషన్ సి ఐ కి,ఏసీపీ కి, సంబంధిత ఎలక్షన్ ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం,కేసు నమోదు చేయగడం జరిగింది. మరల ఇవాళ జిల్లా ఎలక్షన్ అధికారి,కలెక్టర్ కి నేరుగా రాత పూర్వకంగా ఫిర్యాదు చేసిన వైస్ చైర్మన్, మేడ్చల్ మల్కాజ్గిరి ఫిషేర్మన్ కమిటీ ఆకుల నరేందర్ . దీనిపై సానుకూలంగా స్పందించి తప్పక చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది.

# వివాహిత మహిళ ఆత్మహత్య

## అత్తింటి వేధింపులే కారణమంటూ పోలీసులకు ఫిర్యాదు చేసిన తల్లిదండ్రులు

**టైమ్స్ఆఫ్ వార్త-వరంగల్ జిల్లా:**



భర్త అక్రమ సంబంధం, అత్తింటి వేధింపులు తట్టుకోలేక గృహిణి ఆత్మహత్య చేసుకున్న ఘటన పర్వతగిరి మండలం అన్నారంలో చోటు చేసుకుంది. మృతురాలి కుటుంబసభ్యులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులోని వివరాల మేరకు, రాయపర్తి మండలం వెంకటేశ్వరపల్లికి చెందిన వసంతకు, పర్వతగిరి మండలానికి చెందిన శ్రీకాంత్ కు ఇచ్చి వివాహం చేశారు. ఐతే శ్రీకాంత్ కు వేరే అమ్మాయితో సంబంధం ఉండడంతో వసంతకు, శ్రీకాంత్ కు మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఇదే విషయమై శ్రీకాంత్ కుటుంబ సభ్యులను వసంత గట్టిగా నిలదీయగా వాళ్లు కూడా ఇంట్లో ఉంటే ఉండు లేకపోతే వెళ్లిపో అన్నట్లుగా మాట్లాడి ఆమెను వేధించేవారు. భర్త అక్రమ సంబంధం, అత్తింటి వేధింపులు భరించలేక వసంత శనివారం ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకుంది. మెట్టింటి చిత్రహింసల కారణంగానే తన కూతురు చనిపోయిందంటూ వసంత తండ్రి ఎల్లయ్య పర్వతగిరి పోలీసులకు ఫిర్యాదు చేయగా వాళ్లు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# కళ్యాణలక్ష్మికి రూ. 725 కోట్లు మంజూరు

**టైమ్స్ ఆఫ్ వార్త - హైదరాబాద్ :**

రాష్ట్ర ప్రభుత్వం కళ్యాణ లక్ష్మి పథకానికి రూ. 725 కోట్లకు పాలనాపరమైన మంజూరు ఇచ్చింది. 2024 25 బడ్జెట్ కింద కళ్యాణ లక్ష్మి పథకం కింద ఖర్చు పెట్టేందుకు ప్రభుత్వం ఈ నిధులు మంజూరు చేసింది. ఇందుకు సంబంధించి బిసి సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరి బి. వెంకటేశథం శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. 202425 వార్షిక బడ్జెట్ అంచనాల నుంచి అడ్వకేట్ సబ్సిడీ పథకం కింద తొలి త్రైమాసిక నిధులు రూ. 25 లక్షల పరిపాలక మంజూరు ఇస్తూ బిసి సంక్షేమ శాఖ శనివారం ఉత్తర్వులు జారీ చేసింది.

# నకిలీ పత్తి విత్తనాలు విక్రయిస్తే తప్పవు కఠిన చర్యలు

## బెల్లంపల్లి ఏసిపి రవికుమార్

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

రైతులకు అధిక దిగుబడల ఆశ చూపి, అన్నదాతలకు నకిలీ పత్తి విత్తనాలను అంటగట్టి సొమ్ము చేసుకునే దళారులపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని, నకిలీ విత్తనాల విక్రయదారులను గుర్తించి, వారిపైన చట్టపరమైన చర్యలు తీసుకుని, వారిపై పిడి యాక్ట్ పెట్టడానికి సైతం వెనకడబోమని బెల్లంపల్లి ఏసిపి రవికుమార్ శనివారం ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ, బెల్లంపల్లి సబ్ పోలీస్ డివిజన్ పరిధిలో నకిలీ పత్తి విత్తనాల విక్రయాలను అరికట్టే విధంగా నిఘా వ్యవస్థను మెరుగుపరిచామని, ప్రజలు సైతం నకిలీ పత్తి విత్తనాల విక్రయదారుల గురించి సమాచారం తెలిసినట్లయితే పోలీసులకు సమాచారం అందించాలని, సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయన్నారు. బెల్లంపల్లి, మందమర్రి ప్రాంతంలో నకిలీ పత్తి విక్రయదారులను, పాత నేరస్తులను గుర్తించి, సత్ప్రవర్తన కోసం మండల తహశీల్దార్ ల వద్ద బైండోవర్ చేశామని తెలిపారు. అదేవిధంగా వ్యవసాయ శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ, నకిలీ పత్తి విత్తనల విక్రయాలపై అడ్డుకట్ట వేయడానికి ఉమ్మడి టాస్క్ ఫోర్స్ టీమ్ ను ఏర్పాటు చేశామన్నారు. ప్రభుత్వ ఆమోదం లేని నాసిరకం విత్తనాలతో పూత , ఖాతా సరిగా ఉండవని, భూసారం దెబ్బతింటుందని, భవిష్యత్తులో ఆ భూములు వ్యవసాయానికి పనికి రాకుండా పోతాయని, పంట దిగుబడి తగ్గుతుందని వివరించారు. నకిలీ పత్తి విత్తనాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని, అక్రమార్కుల మాయ మాటలు విని, నాసిరకం విత్తనాలను కొనుగోలు చేయవద్దని సూచించారు. నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే వెంటనే సమీపంలోని పోలీసులకు సమాచారం అందించాల్సిందిగా ప్రజలను కోరారు.

# కరెంట్ షాక్ తో యువకుని మృతి...






**టైమ్స్ ఆఫ్ వార్త - ఎడపల్లి**

ఇంట్లో బల్బ్ పెడుతున్న క్రమంలో కరెంట్ షాక్ తగిలి ఓ యువకుడు మృతి చెందిన ఘటన ఎడపల్లి మండలంలోని జాన్కంపేట్ గ్రామంలో శనివారం రాత్రి చోటుచేసుకుంది.... స్థానికులు తెలిపిన వివరాలిలా ఉన్నాయి... నిజామాబాద్ పట్టణంలోని ఎల్లమ్మ గుట్ట ప్రాంతానికి చెందిన 36 సంవత్సరాల అనీల్ రాజ్ అతని తల్లి గోదావరితో కలిసి జాన్కంపేట్ గ్రామంలో ఓఇంట్లో అద్దెకు ఉంటూ జీవిస్తున్నారు. అనీల్ రాజ్ సారంగపూర్ వద్ద గల ఓ పెట్రోల్ బంక్ లో విధులు నిర్వహిస్తున్నాడు. ఈ క్రమంలో విధులు ముగించుకొని ఇంటికి వచ్చిన అనీల్ రాజ్ ఇంట్లో చీకటిగా ఉండడంతో బల్బు బిగించే క్రమంలో దానికి గల కరెంట్ వైరును పట్టుకోవడంతో ఒక్కసారిగా కిందపడిపోయి కొట్టుకొంటుండగా గమనించిన అతని తల్లి వైరును తొలగించే ప్రయత్నం చేసింది. అయినా ఆమె యత్నం ఫలించకపోవడంతో కొద్ది క్షణాల్లో మృత్యువాత పడ్డాడు. ఘటనా సమాచారంతో అక్కడికి చేరుకున్న108 సిబ్బంది అతనిని పరిశీలించి మృతిచెందినట్లు నిర్ధారించారు.

# పిడుగు పాటుకు మేకలు మృతి



**టైమ్స్ ఆఫ్ వార్త - మోతె**

కోదాడ మోతె శనివారం మండల పరిధిలోని కొత్త గూడెం గ్రామ పంచాయితీ శివారులో మధ్యాహ్నం 12 గంటల నుండి కురిసిన వర్షానికి పిడుగు పాటుకు గురై సంకోజు సత్యనారాయణ చారి 60 సంవత్సరాల వయస్సు కలిగిన మేకల కాపరి గ్రామ శివారు ప్రాంతంలో మేకలు మేపుతుండగా కురిసిన అకాల వర్షానికి పిడుగు పాటు కు గురై నాలుగు మేకలు మృతి చెందాయని ప్రకృతి వైపరిత్యం కారణంగా జరిగిన నష్టానికి నాకు ఉన్న ఆదాయ వనరు ఈ నాలుగు మేకలు మృతి చెందాయని ప్రభుత్వ అధికారులు నాకు జరిగిన ఆర్థిక నష్టాన్ని అంచనా వేసి ఆర్థికంగా సహాయం అందించి నన్ను ఆదుకోవాలని మండల అధికారులను కోరారు.

# కార్మిక కాలనీలలో రోడ్లు వేయడంలో సింగరేణి నిర్లక్ష్యం

**టైమ్స్ ఆఫ్ వార్త, మందమర్రి:**

సింగరేణి ఏరియాలోని కార్మిక కాలనీలలో అంతర్గత బీటీ రోడ్లు వేయడంలో సింగరేణి ఏరియా యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుందని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్(ఏఐటీయూసీ) బ్రాంచ్ కార్యదర్శి, శైలేంద్ర సత్యనారాయణ, బ్రాంచ్ ఉపాధ్యక్షుడు భీమనాథుని సుదర్శన్ లు శనివారం ప్రకటనలో ఆరోపించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, ఏరియాలోని అంతర్గత బీటీ రోడ్లు కంకర తేలి, నడవడానికి వాహనాలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందికరంగా ఉన్నదని తెలిపారు. వెంటనే రోడ్లను తిరిగి మరమ్మతులు చేసి, కొత్త రోడ్లు వేయాలని డిమాండ్ చేశారు. గత రెండు, మూడు నెలల క్రితం ఏరియాలోని 3వ జోన్ లో రోడ్లు వేయడం జరిగిందని, మిగిలిన 1,2 జోన్లలో ఇంతవరకు రోడ్లు పనులు మొదలుపెట్టలేదన్నారు. వర్షాకాలం దగ్గర పడుతున్నందున వర్షాలు పడితే రోడ్ల పనులు నిర్వహించరాదని, సింగరేణి యాజమాన్యం, సివిల్ అధికారులు వెంటనే స్పందించి, అంతర్గత బిటి రోడ్లు వెంటనే వేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో ఆందోళనలు చేపడతామని తెలిపారు.



TIMES OF VARTHA (19-05-24)_times of varha main (13-2).qxd 5/19/2024 6:21 AM Page 7



## పశువైద్యశాల ఆకస్మిక తనిఖీ

**జిల్లా అధికారి జెడి సుధాకర్**

టైమ్స్ ఆఫ్ వార్త - మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి



అకాల వర్షాలతో గొర్లకు, బర్లకు, పశువులకు వచ్చే వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా పశు సంరక్షణ శాఖ అధికారి జేడీ సుధాకర్ అధికారులకు సూచించారు. శనివారం ఆయన చిన్నగూడూరు మండల కేంద్రంలోని పశువైద్యశాలని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాలంగా కురిసిన వర్షాలకు నీరు నిలిచిన వరి కోయాల మేత మేసిన గొర్లకు చిటుకు వ్యాధి , బర్లకు గొంతు వాపు , సొల్లు వ్యాధి , పశువులకు జబ్బ వాపు వ్యాధి వచ్చే అవకాశం ఉందని ఈ మూడు వ్యాధులు ప్రబలకుండా వ్యాక్సిన్ సిద్ధంగా ఉంచి ముందస్తు చర్యలు చేపట్టేలా అధికారులను అప్రమత్తం చేస్తున్నామని అన్నారు. గతంలో మండల కేంద్రంలోని గ్రామాల్లో పశువులకు ఇలాంటి వ్యాధులు ఏ గ్రామంలో ఎక్కువ ఉన్నాయన్న సమాచార రికార్డులను పరిశీలించడం జరిగిందని అన్నారు. మండల కేంద్రంలోని పశువైద్యాలలో త్వరలో ప్రత్యేక క్యాంప్ ద్వారా పశువుల పేడ పరీక్షల కార్యక్రమాన్ని నిర్వహిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పశువైద్య అధికారి లక్ష్మి ,అసిస్టెంట్ బక్క తదితరులు పాల్గొన్నారు.

## భారీ వర్షాలొస్తున్నాయ్..

(మొదటి పేజీ తరువాయి)..

ప్ర యాణాలు చేసే ప్రజలు కూడా జాగ్రత్తగా ఉం డాలని సూ చించారు. ఇదిలా ఉంటే శనివారం మధ్యా హ్నం నుంచి హైదరాబాద్‌లోని పలు ప్రాంతా ల్లో భారీ వర్షం కురిసింది. పలు ప్రాం తాల్లోని రోడ్లు వర్షపునీటితో నిండిపోయి చెరువులను తలపించాయి. ఇంకోవైపు ట్రాఫిక్ జా మ్ కావడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందు లు పడ్డా రు. తెలంగాణ రాష్ట్రంలో ఈనెల 24వరకూ వ ర్షాలు కురిసే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. దక్షి ణ చత్తీస్‌గఢ్ నుంచి కొమరిన్ ప్రాంతం వరకూ కొనసాగిన ఆవర్తనం దక్షిణ చత్తీస్‌గఢ్ నుంచి తెలంగా ణ ,రాయలసీమ మీదుగా దక్షిణ అంతర్గత కర్ణాటక వరకూ సగటు సముద్ర మట్టానికి 3.1 కి.మి ఎత్తులో కొనసాగుతోంది. మరో వైపు రాయలసీమ పరిసర పరిసర ఉత్తర తమిళనాడు ప్రాంతంలో సగటు సముద్ర మట్టానికి 5.8 కి. మి ఎత్తులో కేంద్రీకృతమైవున్న చక్రవాతపు ఆవర్తనం శనివారం బలహీనపడింది. దీని ప్రభావంతో రాగల 24గంటల్లో ఒక మోస్తరు నుంచి అక్కడక్కడా భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. ఉరుములు ,మెరుపులు గంటకు 50కిలోమీటర్ల వేగంతో కూడిన బలమైన ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వాతావరణ కేంద్రం వెల్లడించింది.

### 19జిల్లాలకు ఎల్లో అలర్ట్

మారుతున్న వాతవరణ పరిస్థితుల నేపథ్యంలో ఆదివారం రాష్ట్రంలోని 19 జిల్లాలకు ఎల్లో అల ర్ట్ ప్రకటించింది. అదిలాబాద్ , కొమరంభీమ్, మించిర్యాల,పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్, వరంగల్, హన్మకొండ, జనగాం, రంగారెడ్డి, హైదరాబాద్ , మేడ్చెల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్‌నగర్ ,నాగర్‌కర్నూల్ జిల్లాల్లో ఉరుములు మెరుపులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉన్నట్టు వెల్లడించింది.

### శేరిలింగంపల్లిలో 68.8 మి.మి వర్షం

రాష్ట్రంలోని పలు జిలాలలతోపాటు హైదరాబాద్‌లో శనివారం తేలికపాటి నుంచి ఒక మోస్తరు వర్షాలు కురిశాయి. కోన్ని చోట్ల భారీ వర్షం కురిసింది. ఉప్పల్, వనస్థలిపురం,శేరిలింగంపల్లి, ఎల్‌బినగర్, హైదర్‌నగర్, చందానగర్, మియాపూర్, అల్విన్‌కాలనీ, మేడ్చల్, కండ్లకొయ, దుండిగల్ తదితర ప్రాంతాలు తడిసి ముద్దయ్యాయి. గంటకు 40కి.మీ వేగంతో ఈదురు గాలులు వీచాయి. వనస్థలిపురం జాతీయ రహదారిపై భారీగా వరదనీరు చేరడంతో ఆ ప్రాంతం చెరువును తలపించింది. ఫనామా, ఎల్‌బినగర్ మధ్య రాకపోకలకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. అత్యధికంగా రంగారెడ్డి జిల్లా పరిధిలోని శేరిలింగంపల్లిలో 68.8 మి.మి వర్షం కురిసింది. కట్టంగూర్‌లో 65.5,నడిగూడెంలో 63, తొమ్మిడిరేకులలో 58, హయత్‌నగర్‌లో 56.8, కడ్తాల్‌లో 55, శకంర్‌పల్లిలో 50.3, ఉప్పల్‌లో 47.7 ,రామచంద్రాపురంలో 46, మఠంపల్లిలో 44.3, సరూర్‌నగర్‌లో 41.8 ,మల్కాజిగిరిలో 38.8 మి.మి చొప్పున వర్షం కురిసింది. రాష్ట్రంలో మొత్తం 201 కేంద్రాల్లో తేలికపాటి నుంచి ఒక మోస్తరు నుంచి వర్షం కురిసింది. కాగా రాష్ట్రంలో పగటి ఉష్ణోగ్రత అత్యధికంగా కొత్తగూడెంలో 40.1డిగ్రీలు నమోదయ్యాయి.

# బాంచన్ కలెక్టర్ దొర.. కాళ్ళు మొక్కుతా..!

(మొదటి పేజీ తరువాయి)..



గర్జించి తీవ్రమైన ఈదురుగాలులతో కుండపోత వర్షం కురవడంతో ఐకెపి, సివిల్ సప్లై అధికారులు ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అన్నదాతలు పోసిన వరి ధాన్యం రాసులు వానకు కొట్టుకపోవడంతో అన్నం పెట్టే అన్నదాత బ్రతుకులు చిందరవందనం అయి కన్నీరు మున్నీరు అవుతున్నారు. యాసంగి పంట ఎలక్షన్ల షెడ్యూల్ రాకముందు కోసి కొనుగోలు కేంద్రాలకు అన్నదాతలు తరలించే ముందు పౌరసరఫరాధికారులు కొనుగోలు చేసిన వరి ధాన్యాలను మిల్లులకు తరలించేందుకు లారీ ఓనర్సలతో కాంట్రాక్ట్ అగ్రిమెంట్ ను చేసుకుంటారు. ప్రతి లారీ కాంట్రాక్టర్ 15 లారీల ఆర్‌సి బుక్‌లను సివిల్ సప్లై అధికారులకు అందజేయాల్సిం టుంది. అదేవిధంగా ప్రతి మిల్లు ఓనరు 40 మంది హమాలీలను ప్రభుత్వం సేకరించిన ధాన్యాన్ని దిగుమతి చేసుకునేందుకు నియమించుకోవాల్సి ఒటుంది. అదేవిధంగా తూకం చేసిన 50 కేజీలధాన్యాల బస్తాలను రైస్ మిల్లులకు తరలించేందుకు సరిపోను హమాలీలు అందుబాటులో ఉండాల్సి వస్తుంది.

అయితే లారీ కాంట్రాక్టర్లతో కుమ్మక్కైన పౌరసర అధికారులు, వారిని దాబయించలేక కాంట్రాక్టర్లు ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలను పంపలేక అన్నదాతలు నిత్యం అష్ట కష్టాలను కొనుగోలు కేంద్రాలలో పడాల్సి వస్తున్న దుస్థితి పౌరసరఫరాధికారు లకు కనిపించడం లేదా అని రైతు సంఘాల నాయకులు ఆరోపి స్తున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 52 రైస్ మిల్లులు నడుస్తున్నాయి. యాసింగి సీజన్ ప్రారంభంలోనే జిల్లా రెవిన్యూ అదనపు కలెక్టర్, జిల్లా పౌరసరఫరా అధికారులు ప్రతి మిల్లుకు టార్గెట్లను నిర్ణయిస్తూ ఉత్తర్వులు జారీ చేస్తుంది ఈ మేరకు ఐకెపి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని మిల్లులకు సివిల్ సప్లై లారీ కాంట్రాక్టర్లు, హమాలీలతో చేరవేయాల్సి ఉంటుంది. లారీ కాంట్రాక్టర్ కాంట్రాక్ట్ అగ్రిమెంట్ చూపించిన 15 లారీల ఆర్సి బుక్ లతో అధికారులకు అందజేయాల్సింటుంది. బయోమెట్రిక్ విధానం ద్వారా ప్రతి లారీని జిపిఎస్ విధానం ద్వారా మానిటరింగ్ చేస్తూ ప్రభుత్వం సేకరించిన వరి ధాన్యాలను సంబంధిత మిల్లులకు చేరవేయాల్సి ఉంటుంది. అందుకు విరుద్ధంగా ప్రభుత్వ అధికారులు, మిల్లర్లు వివరించడంతో కోపోద్రిక్తులైన అన్నదాతలు వరి ధాన్యం సంచులతో జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు, ఆయా మండలాల తాసిల్దార్ కార్యాలయం ముందు తడిసిన వారి ధాన్యం తో ధర్నాలు నిరసన ర్యాలీలు నిర్వహిస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం సంబంధిత రెవెన్యూ అధికారులు, పౌర సరఫరా అధికారులతో ధాన్య ధాన్యం కొనుగోలు కేంద్రాలలో గత 45 రోజులుగా మగ్గుతున్న లక్షలాది క్వింటాళ్ల వరి ధాన్యాన్ని సంబంధిత అధికారులు కొనుగోలు చేసి అలాట్మెంట్ ప్రకారము రైస్ మిల్లులకు చేర వేయాలని లేని ఎడల తమ ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు ఊట్కూరి అశోక్ గౌడ్ దాచేపల్లి రాజు స్వామి లతో పాటు రైతు సంఘాల నాయకులు హెచ్చరిస్తున్నారు.

# మల్లారెడ్డి హల్‌చల్



కోట్ల రూపాయల విలువ చేసే భూమి పై గ త పదేళ్ల నుండి కోర్టు వివాదం నడుస్తుండగా ఆ భూమి తమదంటే తమదంటూ ఇరువర్గాలు రెచ్చిపోయారు. 'నాట్ టూ ఇంటర్ ఫియర్ ఆర్డర్' ఉంది .. ప్రత్యర్థులు రావద్దు అంటూ ఒక వర్గం వారు భూమిలోకి ప్రవేశించగా, 'మా భూమిలోకి మీరు ఎలా వచ్చారు' అంటూ మాజీ మంత్రి, ఎంఎల్ఎ మల్లారెడ్డి కుటుంబ సభ్యులు గొడవలకు దిగారు. ఈ భూ వివాదం పేట్‌బషీరాబాద్ పో లీసులకు తలనొప్పిగా మారింది. శనివారం ఉదయం నుండి ఇరువర్గాలకు న చ్చచెప్పే ప్రయత్నం పోలీసులు చేసినా వినకుండా నినాదాలు చేస్తుండటంతో వారిని స్టేషన్‌కు తరలించి పరస్పర కేసులు నమోదు చేసిన పోలీసులు నోటీసులు జారీ చేశారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా.. కుత్బుల్లాపూర్ మండలం, జీడిమెట్ల విలేజ్ సర్వేనెంబర్ 82, 83లో సుచిత్ర మిలిటరీ కాంపౌండ్‌వాల్ రోడ్డులో రెండు ఎకరాల 10 గుంటల స్థలంపై మాజీ మంత్రి, మేడ్చల్ ఎంఎల్ఎ చామకూర మల్లారెడ్డి కుటుంబ సభ్యులకు, స్థానికంగా ఉండే 15 మంది సభ్యులకు వివాదం నెలకొంది. ఈ స్థలంపై పదేళ్ల నుంచి వివాదం కోర్టులో నడుస్తోంది. మాజీ మంత్రి మల్లారెడ్డి, ఎంపిగా, ఎంఎల్ఎగా, మంత్రిగా ఉండి అధికార బలంతో దౌర్జన్యం చేసి తమను భూమిలోకి రానివ్వలేదని ప్రత్యర్థులు కోర్టు ఆర్డర్ తెచ్చుకుని భూమిలోకి వెళ్లారు. అక్కడ తమ స్థలం ఉందంటూ కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రి అక్రమంగా ప్రవేశించి అక్కడ ఉన్న నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా, రేకుల ఫెన్సింగ్ నిర్మాణం చేసి కంచె వేసుకున్నారు. ఈ విషయమై శనివారం ఉదయం తెలుసుకున్న మల్లారెడ్డి కుటుంబ సభ్యులు పోలీస్ స్టేషన్‌కు వెళ్లి ఫిర్యాదు చేయగా సిబ్బంది లేరని, తాము దర్యాప్తు చేస్తాం అంటూ పోలీసులు సమాధానం ఇచ్చారు. దీంతో మల్లారెడ్డి తమ అనుచరులు, కుమారుడు భద్రారెడ్డి, అల్లుడు, మల్కాజిగిరి ఎంఎల్ఎ రాజశేఖర్ రెడ్డితో కలిసి స్వయంగా భూమి వద్దకు వెళ్లారు. అక్కడ అన్నీ కూల్చివేసి ఉండటంతో కోపంతో ఊగిపోయిన ఆయన 'ఎవడురా కూల్చివేశారు.. పట్టుకోండి.. తర్మండి..' అంటూ సిబ్బందికి, అనుచరులకు సంకేతాలు ఇచ్చారు. దీంతో రెచ్చిపోయిన వారు ప్రత్యర్థులు వేసిన షీట్లను పోలీసుల ముందే తొలగించారు. ఈ విషయం తెలుసుకున్న ప్రత్యర్థులు అక్కడకు వచ్చి మల్లారెడ్డి డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. దీంతో రంగంలోకి దిగిన పోలీసులు ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నం చేసినా వినకపోవటంతో భారీ ఎత్తున బలగాలను దింపారు. పేట్ బషీరాబాద్ ఎసిపి రాములు ఆధ్వర్యంలో బందో బస్తు ఏర్పాటు చేసి దాడులు జరగకుండా ఉండేందుకు, ఆల్వాల్, సూరారం, శామీర్‌పేట, మేడ్చల్ సిఐలు, సిబ్బంది, ఎస్‌ఓటి పోలీసులు మోహరించారు. పరిస్థితి చేయి దాటుతుండగా మాజీ మంత్రి మల్లారెడ్డి ని అదుపులోకి తీసుకున్న పోలీసులు కొద్దిసేపటి తరువాత మర్రి రాజశేఖర్ రెడ్డిని కూడా స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడిన మల్లారెడ్డి, రాజశేఖర్ రెడ్డి ప్రాణాలు తెగించి అయినా తమ భూమిని తాము కాపాడుకుంటామని, ప్రభుత్వం, పోలీసులు పూర్తిగా వ్యతిరేకంగా పనిచేస్తున్నారని విమర్శించారు. ఎంఎల్ఎల భూమికే రక్షణ లేకుంటే సామాన్యుల పరిస్థితి ఏమిటి అంటూ ధ్వజమెత్తారు.

### ప్రభుత్వంపై మల్లారెడ్డి ధ్వజం

పోలీసులు, కాంగ్రెస్ ప్రభుత్వ సహకారంతోనే తమ భూమిలో రౌడీలు అక్రమంగా ప్రవేశించడమే కాకుండా నిర్మాణాలను కూల్చివేశారంటూ ఎంఎల్ఎ మల్లారెడ్డి ఆరోపించారు. 10 సంవత్సరాల నుంచి పొజిషన్లో ఉన్న భూమిలో కొందరు వ్యక్తులు రాత్రికి రాత్రి అక్రమంగా ప్రవేశించి, బీర్లు, బిర్యానీలు తెచ్చుకుని, వండుకొని తిని కత్తులు, కొడవళ్లు, తీసుకుని వచ్చి తమ భూమిలో అక్కడ ఉన్న నిర్మాణాలను కూల్చివేయడమే కాకుండా, రేకుల ఫెన్సింగ్ ఏర్పాటు చేశారని తెలిపారు. ఈ విషయమై శనివారం ఉదయం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా సిబ్బంది లేరంటూ పోలీసులు సమాధానం ఇచ్చారని, దీంతో చేసేది లేక తానే స్వయంగా భూమి వద్దకు వచ్చారని మల్లారెడ్డి అన్నారు. కాంగ్రెస్ నాయకుడు, ప్రభుత్వ విప్ లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి అనే వాళ్ళు 8 నెలలు నుండి తన వద్దకు వస్తున్నారని, తాను సర్వే పెట్టు, టీపెన్ సర్వే చేసి తీసుకో అన్నానని, కానీ వాళ్ళు 100 మంది రౌడీలతో వచ్చి దౌర్జన్యం చేసి భూమిలోకి వచ్చి వాచ్‌మెన్ల ఫోన్లు లాక్కుని కబ్జాకు యత్నించారని మల్లారెడ్డి ఆరోపించారు.

### మల్లారెడ్డి భూ మాయను అడ్డుకుంటాం

స్థలం యజమాని బషీర్ , బాధితుడు శ్రీనివాస్ రెడ్డి తదితరులు మాట్లాడుతూ.. తమ భూమిని ఎంఎల్ఎ మల్లారెడ్డి ఆక్రమించి పొజిషన్లో ఉన్నారని, ఈ విషయంపై వివాదం కోర్టులో ఉండటంతో పాటు తమకు అనుకూలంగా ఇంజక్షన్ ఆర్డర్ వచ్చిందని తెలిపారు. ఇప్పటికే ఈ విషయంపై మల్లారెడ్డితో పలు రకాలుగా చర్చలు జరిపిన ఫలితం లేకుండా పోయిందని, భూకబ్జాదారుడైన మల్లారెడ్డిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. స్టేషన్ లో పోలీస్‌లు ఇరు వర్గాలకు నోటీసులు ఇచ్చిన అనంతరం మళ్లీ భూమి వద్దకు చేరుకోగా పోలీసుల సమక్షంలో రెవిన్యూ అధికారులు భూసర్వే నిర్వహించారు. సర్వే రిపోర్ట్ ఆధారంగా భూమి ఎవరిది ఎక్కడ ఉంది.. ఎవరు కబ్జా చేశారు అనేది తేలుతుందని ఇరువర్గాలు వేచి చూస్తున్నారు.

# అబ్బాయిల హవా









**హైదరాబాద్ :** ఎప్‌సెట్‌లో అబ్బాయిలు ర్యాంకుల పంట పండించారు. ఇంజనీరింగ్‌లో టాప్-10 ర్యాంకుల్లో 10కి 9 ర్యాంకులు అబ్బాయిలకే దక్కాయి. అగ్రికల్చర్ టాప్ టెన్ ర్యాంకుల్లోనూ ఏడింటిని కైవసం చేసుకున్నారు. ఇంజనీరింగ్ విభాగంలో టాప్ 10లో ఒకే ఒక అమ్మాయి నిలవడం వి శేషం. మొదటి పది ర్యాంకుల్లో 9 ర్యాంకులు అబ్బాయిలే కైవసం చేసుకోగా, టాప్ 10 ర్యాంకులో ధనుకొండ శ్రీనిధి ఒకరుగా నిలిచా రు. అలాగే అగ్రికల్చర్, ఫార్మా విభాగంలో టా ప్ 1,3,10 ర్యాంకులు అమ్మాయిలు కైవసం చేసుకున్నా రు. రాష్ట్ర విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశంశనివారం జెఎన్‌టియుహెచ్‌లో ఎప్‌సెట్ ఫలితాలను విడుదల చేశా రు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉన్నత విద్యామండలి చైర్మన్ ఆర్.లిం బాద్రి, జెఎన్‌టియుహెచ్ వైస్ ఛాన్సలర్ కట్టా నర్సింహ్మారెడ్డి, ఎప్‌సెట్ కన్వీనర్ డీన్‌కుమార్, కో కన్వీనర్ విజయ్‌కుమార్‌రెడ్డి, ఉ న్నత విద్యామండలి వైస్ చైర్మన్లు వి. వెంకట రమణ, ఎస్‌కె మహమూద్, కార్యదర్శి శ్రీరాం వెంకటేశ్ తదితరులు పా ల్గొన్నారు. ఈ సారి ఇంజనీరింగ్‌లో 74.98 శా తం ఉత్తీర్ణత నమో దు కాగా, అగ్రికల్చర్ ఎంసెట్‌లో 89.66 శా తం ఉత్తీర్ణత నమోదైంది. ఈనె ల 7 నుంచి 11 వరకు ఎప్‌సెట్ పరీక్షలు జరగ గా, 7,8 తేదీలలో అగ్రికల్చర్, ఫార్మా పరీక్షలు, 9,10,11 తేదీలలో ఇంజనీరింగ్ విభాగానికి పరీక్షలు నిర్వహించారు. ఇంజనీరింగ్ ఎప్‌సెట్ పరీక్షకు 2,54,750 మంది విద్యార్థులు దరఖాస్తు చేసుకోగా, 2,40,618 మంది పరీక్షలకు హాజరయ్యారు. అందులో 1,80,424 మంది విద్యార్థులు (74.98 శాతం) ఉత్తీర్ణత సాధించారు. అలాగే అగ్రికల్చర్, ఫార్మా ఎప్‌సెట్‌కు 1,00,432 మంది దరఖాస్తు చేసుకోగా, 91,633 మంది హాజరయ్యారు. అందులో 82,163 మంది(89.66 శాతం) ఉత్తీర్ణత సాధించారు. ఇంజనీరింగ్‌లో ఎప్‌సెట్‌లో ఎపి శ్రీకాకుళం జిల్లాకు చెందిన సతివాడ జ్యోతిరాదిత్య రాష్ట్రస్థాయిలో మొదటి ర్యాంకు సాధించగా, ఎపి కర్నూల్ జిల్లాకు చెందిన గొల్ల లేఖ హర్ష రెండో ర్యాంకు సాధించారు. సికింద్రాబాద్‌కు చెందిన రిషి శేఖర్ శుక్లా మూడో ర్యాంకు, మాదాపూర్‌కు చెందిన భోగలపల్లి సందేష్ నాలుగో ర్యాంకు, ఎపి కర్నూల్‌కు చెందిన మురసాని సాయి యశ్వనాథ్‌రెడ్డి ఐదవ ర్యాంకు సాధించారు. అలాగే అగ్రికల్చర్ విభాగంలో ఎపి అన్నమయ్య జిల్లాకు చెందిన ఆలూర్ ప్రణీత మొదటి ర్యాంకు పొందగా, ఎపి విజయనగరం జిల్లాకు చెందిన ఎన్.రాధాకృష్ణ రెండో ర్యాంకు, వరంగల్ జిల్లాకు చెందిన గడ్డం శ్రీవర్షిని మూడో ర్యాంకు, ఎపి చిత్తూరు జిల్లాకు చెందిన సొంపల్లి సాకేత్ రాఘవ్ నాలుగో ర్యాంకు, గోల్కొండ అసిఫ్ నగర్‌కు చెందిన రేపాల సాయి వివేక్‌కు ఐదవ ర్యాంకు లభించింది.

### ఫలితాలను చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దు : బుర్రా వెంకటేశం

ఎప్‌సెట్‌కు గత పదిసంత్సరాల్లో లేనతంగా విద్యార్థులు ఈసారి దరఖాస్తు చేసుకున్నారని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం పేర్కొన్నారు. ఎలాంటి ఇబ్బందులు లేకుండా, ప్రశాంతంగా పరీక్షలు నిర్వహించినట్లు చెప్పారు. గతంలో ఒక్కో షిఫ్ట్‌లో 25 వేల మంది మాత్రమే పరీక్ష రాసేవారని, కానీ ఇప్పుడు ఒక్కో షిఫ్ట్‌లో 50 వేల మంది పరీక్ష రాసినట్లు వివరించారు. ఫలితాలను చూసి విద్యార్థులు ఆందోళన చెందవద్దని సూచించారు. ఇంజినీరింగ్‌లో తొలి పది ర్యాంకుల్లో తొమ్మిదింటిని బాలురు కైవసం చేసుకున్నారని అన్నారు. ఇందులో మొదటి రెండు ర్యాంకులు ఎపి విద్యార్థులకు వచ్చాయని వెల్లడించారు. రాష్ట్రం నుంచి ఉత్తీర్ణత సాధించిన అందరికీ ఇంజినీరింగ్ విభాగంలో సీట్లు వస్తాయని తెలిపారు. వారం రోజుల్లోనే అడ్మిషన్ షెడ్యూల్ విడుదల చేస్తామని పేర్కొన్నారు. వచ్చే ఏడాది నుంచి ఆన్‌లైన్ వేరిఫికేషన్ ప్రారంభించేందుకు కృషి చేస్తామన్నారు. పరీక్షల నిర్వహణ, ఫలితాల విడుదలతో సమర్థంగా పనిచేసిన అధికారులను బుర్రా వెంకటేశం ప్రశంసించారు. గతంలో ఎంసెట్ నిర్వహించే పరీక్షను మొదటిసారి ఇఎపిసెట్ పేరుతో నిర్వహించామని విద్యాశాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తెలిపారు.

**PRINTED, PUBLISHED & OWNED BY** G.JANARDHAN REDDY, H.NO, 16-11-511/B/7,OPP : STREET KRISHINANDA MATAM, DILSUKHNAGAR, HYDERABAD-36. PRINTED AT y.v. reddy, binding works, h.no.5-20, shivani hotel line, gurga nagar, Hyderabad-36, Telangana.Editor G.JANARDHAN REDDY, RNI NO. **APTEL/2007/22828** CELL: 9948789066